

## ధర్మారపు ప్రకాష్ పై దాడి చేసిన నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### -పరువు దాడిని తీవ్రంగా ఖండించిన ప్రజాసంఘాల నాయకులు.

మర్చి 28, నర్సంపేట ప్రజాకలం ప్రతినిధి

నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో ధర్మారపు ప్రకాష్ దళిత యువకుడు పై దాడి చేసిన దుండగులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని, దాడిలో పాల్గొన్న వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు మరియు అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేయాలని దళిత రత్నం కళ్లెపెల్లి ప్రణయ్ దీప్ డిమాండ్ చేశారు. తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు ప్రకాష్ నర్సంపేట పట్టణానికి చెందిన యువతితో చదువుకునే రోజుల నుండి ప్రేమించుకుంటున్నారు ఇది తెలిసిన యువతి తండ్రి గత కొన్ని నెలల క్రితం ప్రకాష్ ను బెదిరించి పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. కొన్ని రోజుల క్రితం అమ్మాయి సెల్ ఫోన్ నుండి నర్సంపేటకు రమ్మంటూ తండ్రి మెసేజ్ పంపించగా ప్రియురాలే మెసేజ్ పంపించిందని నర్సంపేటకు వచ్చిన యువకున్ని అమ్మాయి తండ్రి మరియు కొద్ది మందితో కలిసి విచక్షణారహితంగా కులం పేరుతో దూషిస్తూ కొట్టారు. హనుమకొండ లోని ఒక ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ప్రకాష్ ను ప్రజా సంఘాల నాయకులు పరామర్శించి జరిగిన వాస్తవం తెలుసుకున్నారు. దుండగులు కొడుతున్న దెబ్బలకు తాళలేక ప్రకాష్ స్పృహ కోల్పోగా మంచినీళు తాపిస్తూ కాళ్ళు చేతులపై కొట్టి పని చేయకుండా చేశారు, ప్రకాష్ చనిపోతాడని భావించిన వారు 100ఫోన్ చేస్తున్నాం మా ఇంటికి దొంగతనానికి వచ్చావని చెప్పాలని లేదా చంపేస్తామని బెదిరించారని ధర్మరపు ప్రకాష్ తెలిపారు. ధర్మారపు ప్రకాష్ ను విచక్షణారహితంగా కొట్టిన దుండగులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు తోపాటు అటెంపు మర్డర్ కేసు నమోదు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్, నాయకులు విజయ్ కుమార్, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటి వీర ప్రకాష్, దళిత రత్న అందే రవి విద్యార్థి సంఘం నాయకులు నరేష్, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టేట్ ఆన్ లైన్ ఫీజు పెంచడంతో నిరుద్యోగులు బాగుపడేది ఎలా?

### ఏ ఐ ఎఫ్ డీ ఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు

మర్చి 28, చెన్నారావుపేట మండలం ప్రజాకలం ప్రతినిధి.

మండల ఏ ఐ ఎఫ్ డీ ఎస్ (అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య) ఆధ్వర్యంలో రమేష్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం టె ట్ ,టీచర్ ఎలిజిబులిటీ టెస్టు, పరీక్ష ఫీజును అధికంగా పెంచడం వల్ల నిరుద్యోగులపై





పెను భారం పడుతున్నదని అన్నారు.గత ప్రభుత్వం ఒక్క పేపర్ రాస్తే రూ 200 ఉండేది రెండు పేపర్లు కు కలిపి 400 ఉండేది కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పేపర్ కి 1000 రూపాయలు రెండు పేపర్లకి ?2,000 పెంచడం వలన పేద మధ్యతరగతి నిరుద్యోగులపై అధిక ఆర్థిక భారం పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు గత ప్రభుత్వం ఉద్యోగాల పేరిట నోటిఫికేషన్ ఇచ్చి చాలామంది నిరుద్యోగులు కోచింగ్ సెంటర్లలో వేలాది రూపాయలు ఫీజులు కట్టి కోచింగ్ తీసుకొని ప్రభుత్వ అసమర్థత వల్ల పేపర్ లీకేజీలు అవకతవకలు చేసి నిరుద్యోగులను మోసం చేసింది అని అన్నారు నిరుద్యోగులు పై ఆర్థికంగా మానసికంగా నష్ట పోయిన ఉన్నారని అన్నారు, నిరుద్యోగులకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వారి యొక్క పరిస్థితులను అర్థం చేసుకొని ఆన్లైన్ టేట్ పరీక్ష ఫీజును తగ్గించాలని వారికి న్యాయం చేకూర్చాలని పాత పద్ధతిలోనే పరీక్ష ఫీజు విధానాన్ని కొనసాగించాలని లేదంటే పరీక్ష ఫీజును ఫ్రీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు...

## కాబోయే వధూవరులను ఆశీర్వదించిన గిరిజన సంఘం నాయకులు

కొణిజర్ల, మార్చి 28 (ప్రజాకలం న్యూస్):

గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు బాధావత్ సైదులు నాయక్,గ్ కౌసల్య దంపతుల కుమారుడు సురేష్ కు స్టేషన్ బేతంపూడి గ్రామానికి చెందిన పల్లవితో నిశ్చితార్థ వేడుక గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ట్ గుగులోతు నరసింహారావు, సిపియం జిల్లా నాయకులు బానోతు భరత్ హాజరై కాబోయే వధూవరులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట గిరిజన సంఘ నాయకులు గుగులోతు సంతు, గుగులోతు శ్రీను, బానోతు మంగ్యా, భూక్యా నరేష్, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.






# జర్నలిస్టులకు అండగా టీడబ్ల్యూజేఎఫ్

### -జర్నలిస్టుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి.
### -టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య.
### -ఘనంగా టీడబ్ల్యూజేఎఫ్ మనుకోట జిల్లా 2వ మహాసభ.

మహబూబాబాద్ మార్చి 28(ప్రజాకలం ప్రతినిధి):

రాష్ట్రంలో జర్నలిస్టులకు అండగా నిలిచే ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) మాత్రమే అని.. వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతర పోరాటాలు నిర్వహిస్తామని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. గురు వారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని షోయబ్ ఉల్లాఖాన్ ప్రాంగణంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ద్వితీయ మహాసభను సంఘం జిల్లా అధ్యక్షుడు మట్టూరి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన మహాసభలో మామిడి సోమయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పదవుల కోసం, అక్రమ సంపాదన కోసం పాకులాడే సంఘాల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని సంఘాలు జర్నలిస్టుల సమస్యలను గాలికొదిలేసి ప్రభుత్వాలకు కొమ్ము కాస్తున్నాయని ధ్వజమెత్తారు. టీడబ్ల్యూజేఎఫ్ ప్రజాస్వామ్యబద్ధంగా జర్నలిస్టుల సమస్యలపై పోరాడే యూనియన్ అని అన్నారు. గత పదేళ్లగా అధికారంలో ఉన్న బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు అన్యాయం చేసిందని, ఆ ప్రభుత్వానికి కొమ్ముకాసిన యూనియన్లు జర్నలిస్టులకు కనీసం ఇండ్ల స్థలాలు కూడా ఇప్పించలేకపోయాయని విమర్శించారు. మరొక యూనియన్ నాయకులు ప్రభుత్వ పదవుల కోసం జర్నలిస్టులను పావులుగా వాడుకుంటున్నదని ఆరోపించారు.

ఏ పదవులూ ఆశించని టీడబ్ల్యూజేఎఫ్ కేవలం జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పోరాడుతున్నదని అన్నారు. బీఆర్ ఎస్ ప్రభుత్వంలో పదేళ్లు జర్నలిస్టులు అనేక ఇబ్బందులు పడ్డారని, ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని, అందుకే జర్నలిస్టులు సైతం ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని కోరుకున్నారని అన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, పెన్షన్ స్కీమ్ వంటి దీర్ఘకాలిక డిమాండ్ల సాధనకై తమ సంఘం నిరంతరం పోరాడుతుందని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం లాగా కాలయాపన చేస్తే పోరాటం చేయక తప్పదని అన్నారు. ఇవాళ జర్నలిస్ట సంఘాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, పదిమంది కలిసి సంఘం పెడుతున్నారని, కులాల వారిగా సంఘాలు ఏర్పడుతున్నాయని అన్నారు. కలానికి కులం లేదని, వలచనైతే చులకనవుతామని, జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉండాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. మీడియా రంగంలో రాబోయేది డిజిటల్ యుగం అని, చిన్న పత్రికలు, డిజిటల్ మీడియా, సోషల్ మీడియా వ్యవస్థలు విస్తరించాయని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన జర్నలిస్టులను గౌరవించి ఆదుకోవాల్సిన పాలకులు విస్మరించడం సరైంది కాదని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఉద్యోగ, ఆరోగ్య భద్రత, పెన్షన్ స్కీమ్, హెల్త్ స్కీమ్, ప్రత్యేక రక్షణ చట్టం వంటి డిమాండ్ల సాధనకై నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. అవకాశవాద జర్నలిస్ట సంఘాలకు భిన్నంగా, జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని మామిడి సోమయ్య అన్నారు. జిల్లాలో అన్యాయానికి గురవుతున్న జర్నలిస్టులకు అండగా ఉంటూ సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన జిల్లా నాయకత్వాన్ని కోరారు.

ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్డబ్ల్యూజే) కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల కోసం ఐఎఫ్ డబ్ల్యూజే పోరాడుతుందని తెలిపారు. జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయాలని, ఇందు కోసం పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలనే డిమాండ్ తో ఐఎఫ్ డబ్ల్యూజే పోరాడుతుందని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, కోశాధికారి ఆర్. వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా టీడబ్ల్యూజేఎఫ్ బలంగా ఉందని, మహబూబాబాద్ జిల్లాలో కూడా తిరుగులేని యూనియన్ గా తయారు చేయాలని కోరారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా నూతన కమిటీని మహబూబాబాద్ జిల్లాలోని మండలాల వర్కింగ్ జర్నలిస్టుల సమక్షంలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య నూతన జిల్లా కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా మట్టూరి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొమ్మనబోయిన యాకయ్య, కోశాధికారిగా యనమాల కిరణ్, ఉపాధ్యక్షులుగా పుల్లూరి ఉపేందర్, ఊడుగుల ఐలయ్య, పొడగంటి శేఖర్, బోట్ల రామ్మూర్తి, సహాయ కార్యదర్శులుగా పల్లెపంగు ఉపేందర్, కొంపెల్లి అమర్, జి కృష్ణవేణి, చాపల కృష్ణారెడ్డి, నిరంజన్, వేర్పుల మహేందర్, మరియు 12 మంది ఈసీ మెంబర్లతో కూడిన నూతన కమిటీని ఏకగ్రీవంగా రాష్ట్ర అధ్యక్షుడు ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, మా అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డుపల్లి ఉపేందర్, ఏబీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగుర్తి సుధాకర్, జిల్లాలోని మండలాల వర్కింగ్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.


## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సండ్రా వెంకటవీరయ్య



తల్లాడ మార్చ్ 28( ప్రజా కలం న్యూస్) : తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన రెడ్డెం నారాయణరెడ్డి(లేటు), చిన్నమ్మ దంపతుల కుమారుడు సతీష్ రెడ్డి, శ్రావణిల వివాహం గురువారం తల్లాడ జిఎన్ఆర్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, నాయకులు నాగిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ ఫోన్లను భద్రంగా ఉంచుకోవాలి

### 10 సెల్ ఫోన్ లను బాధితులకు అప్పగించిన తల్లాడ ఎస్సై కొండల్ రావు



**తల్లాడ, మార్చి 28 (ప్రజా కలం న్యూస్):**

ప్రతిఒక్కరూ మొబైల్ ఫోన్లను భద్రంగా దాచుకోవాలని, జనాలు రద్దీగా ఉండే ప్రదేశాల్లో అప్రమత్తంగా ఉండాలని తల్లాడ ఎస్సై బి. కొండలరావు సూచించారు. ఇటీవల సెల్ ఫోను పోగొట్టుకున్న తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన దాసరి జానకి అనే మహిళకు గురువారం ఆయన సెల్ ఫోన్ అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బస్టాండ్ ల్లో, ఇతర రద్దీగా ఉన్న ప్రదేశాల్లో అపరిచితులు సెల్ ఫోన్లు దొంగలించడం లేక జారిపడటం జరుగుతుందని, ఎవరైనా సెల్ ఫోన్ లు పోతే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు. అలా అందించిన వెంటనే తాము దాన్ని ట్రేస్ అవుట్ చేసి బాధితులకు అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 10 సెల్ ఫోన్లు పట్టుకొని బాధితులకు అందించినట్లు తెలిపారు. సెల్ ఫోన్ వ్యక్తులు కూడా అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు.

## అశ్రునయనాలతో నర్సిరెడ్డి మృతదేహం స్వగ్రామం కు చేర్చిన ఆర్కే ఫౌండేషన్

మధిర మార్చి 28 (**ప్రజా కలం న్యూస్**):


మధిర మండలం నిదానపురం గ్రామంలో మిర్చి తోటలో ప్రమాదవశాత్తు రోటవేటర్ కిందపడి మృతి చెందిన రైతు నర్సిరెడ్డి మృతదేహాన్ని సంఘటనా స్థలం నుంచి మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం స్వగ్రామం నిదానపురం కు తరలించిన పోలీసులు మరియు ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం బాధ్యులు దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్.



## పలు కార్యక్రమాలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు

మధిర మార్చి 28 (ప్రజా కలం ప్రతినిధి )

మొదటిగా ఎర్రుపాలెం మండలం రామన్నపాలెం గ్రామంలో అయిలూరి నాగిరెడ్డి మనుమడు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మధిర లోని సాయి బాబా ఆలయ మండపం నందు జరుగుతున్న తెరాటి ప్రసాదరావు కుమార్తె ఓణీలు అలంకరణ వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించి నూతన వస్త్రాలను కానుకగా అందించారు ఈ కార్యక్రమాల్లో ఎర్రుపాలెం మండలం ఎంపీపీ దేవరకొండ శిరీష, తల్లపురెడ్డి నర్సిరెడ్డి, చిట్టియ్య, బొబ్బిల్లపాటి బాబురావు, నందిగాం సందీప్, దేవరకొండ చిరంజీవి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు



## వెంకటాపురంలో కన్నులపండువగా సీతారామ లక్ష్మణ రామాలయ, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాలు

తల్లాడ, మార్చి 28 (ప్రజా కలం న్యూస్): తల్లాడ మండలం లోని వెంకటాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామలక్ష్మణ రామాలయం, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాలు గురువారం కన్నుల పండువగ నిర్వహించారు. వీటితోపాటు ముత్యాలమ్మ తల్లి, అంకమ్మ తల్లి దేవాలయాల ప్రతిష్టలను చేశారు. వేలాదిమంది భక్తుల నడుమ, అర్చకులు, పూజారులు, వేద పండితుల సాక్షిగా దేవాలయాలతో పాటు ధ్వజస్తంభంను ప్రతిష్టించారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు ఏరువా గోపాలరావు ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. వేలాది మంది భక్తులు హాజరు కావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ ఆడపడుచులు, చుట్టుపక్కల



గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామానికి చెందిన షేక్. సిలార్ ముస్లిం అయినప్పటికీ హిందూ, ముస్లిం భాయ్ భాయ్ అంటూ బంధుమిత్రులతోపాటు మహారాష్ట్ర కూలీలకు సైతం చీర, కండవాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ పోలేపల్లి కోటేశ్వరరావు, నాగళ్ళ వెంకటేశ్వరరావు, ఏరువా కృష్ణయ్య, నెలవెల్లి వెంకటేశ్వరరావు, పోలేపల్లి నాగేశ్వరరావు, ఉప్పేర్ల భద్రయ్య, మోత్కూరు మల్లాచారి, రాయల వెంకటేశ్వరరావు, చావా నారాయణ, డాక్టర్ కాపా మురళీకృష్ణ, గుర్రం శ్రీనివాసరావు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## అంకమ్మ తల్లి ఆలయాన్ని ప్రతిష్టించిన ఏరువా గోపాలరావు

తల్లాడ, మార్చి 28 (ప్రజాకలం న్యూస్):

తల్లాడ మండలంలోని వెంకటాపురం గ్రామంలో అంకమ్మ తల్లి దేవాలయాన్ని గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు ఏరువా గోపాలరావు నిర్మించారు.



తన సొంత ఖర్చులతో అంకమ్మ తల్లి ఆలయాన్ని ఏర్పాటు చేసి ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ఆ దేవాలయాలతో పాటు అంకమ్మ తల్లి దేవాలయాన్ని ప్రతిష్టించాలని ఉద్దేశంతో గ్రామస్తుల కోరిక మేరకు ఆలయాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వాటితో పాటు ప్రతిష్టించడంతో భక్తులు అధిక సంఖ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కు ఆయన ప్రత్యేక స్వాగతం పలికి సన్మానం చేశారు.



## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన పోలింగ్ ఎంఈఓ ప్రభాకర్


మధిర మార్చి 28 ( ప్రజా కలం ప్రతినిధి )

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందని ఎంఈఓ వై ప్రభాకర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో నాలుగు ఫ్యాన్లు నాలుగు ట్యూబ్ లైట్లు చార్జింగ్ పెట్టేందుకు సాకెట్లు తప్పనిసరిగా ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు అదే విధంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేసి అందులో నీళ్లు, విద్యుత్ సౌకర్యం ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా తాగునీరు సౌకర్యం ఏర్పాటు చేసే విధం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు జిల్లా కలెక్టర్ ప్రతి ప్రాథమిక పాఠశాలకి 25 వేల రూపాయలు ఉన్నత పాఠశాలకు లక్ష రూపాయలు అడ్వాన్సుగా మంజూరు చేయటం జరిగింది అన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన పోలింగ్ ఎంఈఓ ప్రభాకర్

మధిర మార్చి 28 ( ప్రజా కలం ప్రతినిధి )

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందని ఎంఈఓ వై ప్రభాకర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో




నాలుగు ఫ్యాన్లు నాలుగు ట్యూబ్ లైట్లు చార్జింగ్ పెట్టేందుకు సాకెట్లు తప్పనిసరిగా ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు అదే విధంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేసి అందులో నీళ్లు, విద్యుత్ సౌకర్యం ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా తాగునీరు సౌకర్యం ఏర్పాటు చేసే విధం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు జిల్లా కలెక్టర్ ప్రతి ప్రాథమిక పాఠశాలకి 25 వేల రూపాయలు ఉన్నత పాఠశాలకు లక్ష రూపాయలు అడ్వాన్సుగా మంజూరు చేయటం జరిగింది అన్నారు.

## జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన కృష్ణాపురం విద్యార్థిని హాని

మధిర మార్చి 28 ( ప్రజా కలం ప్రతినిధి )

జాతీయస్థాయి 33వ సబ్ జూనియర్ కబడ్డీ పోటీలో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్రం నుండి మధిర మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన విద్యార్థిని బోల్లేద్దు హనీ సి ఓ ఈ దానవాయిగూడెం ఖమ్మం ,టీఎస్ డబ్ల్యూ




ఆర్ ఎస్ స్కూల్ నందు 9వ తరగతి ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం తెలియజేశారు. ఈనెల మార్చి 31 నుంచి ఏప్రిల్ 3 వ తారఖు వరకు బీహార్ రాష్ట్రం పాట్నా లో జరగబోయే 33 వ సబ్ జూనియర్ జాతీయ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ లో ఖమ్మం జిల్లా మధిర మండలం మునగాలకృష్ణాపురం కి చెందిన బొల్లెద్దు హనీ డీ బై ఓ అరుణ. తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టు తరపున పాల్గొనేందుకు ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె జగదీశ్వర యాదవ్ ప్రకటించారు. ఈ సందర్భంగా హనీకి పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## అనకాపల్లిలో లోకల్ వర్సెస్ నాన్ లోకల్

విశాఖపట్టణం: ఎట్టకేలకు అనకాపల్లి ఎంపీ సీటుపై క్లారిటీ ఇచ్చేసింది వైఎస్ఆర్సీపీ. ప్రత్యర్థి ఎవరన్నది ప్రకటన వచ్చాక అన్నికోణాల్లో పరిశీలించింది. చివరకు డిప్యూటీ ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పేరు ప్రకటించింది. టీడీపీ–బీజేపీ–జనసేన కూటమి అభ్యర్థి సీఎం రమేష్ని ఆయన ఢీ కొట్టనున్నారు.వైసీపీ హైకమాండ్ అసెంబ్లీ, ఎంపీ అభ్యర్థులను ఒకేసారి ప్రకటించింది. అయితే అనకాపల్లి సీటును మాత్రం పెండింగ్లో పెట్టింది. ఎందుకు పెండింగ్లో పెట్టిందన్న విషయం పార్టీలోని సీనియర్లకు మాత్రమే తెలుసు. మరే నాయకుడికి తెలీకుండా గోప్యంగా ఉంచింది. తొలుత అనకాపల్లి నుంచి జనసేన నుంచి నాగబాబు బరిలోకి దిగే ఛాన్స్ ఉందంటూ వార్తలొచ్చాయి. ఆ తర్వాత సీఎం రమేష్ పేరిట ఫ్లెక్సీలు కనిపించడంతో అందరిలోనూ అంచనాలు పెరిగాయి.రీసెంట్గా బీజేపీ విడుదల చేసిన జాబితాలో సీఎం రమేష్కు కేటాయించింది. వెంటనే ఆలస్యం చేయకుండా డిప్యూటీ ముఖ్యమంత్రిగా ఉన్న బూడి ముత్యాలనాయుడు పేరు ప్రకటించింది వైసీపీ. మాడుగుల అసెంబ్లీ సీటును ముత్యాలనాయుడు కూతురు అనురాధకు కేటాయించింది అధిష్టానం.

# త్రిముఖ పోటీ- రేసులో నెగ్గేదెవరు, తగ్గేదెవరో !







వరంగల్ : మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో పోటీ చేస్తున్న వారంతా ఎంపీలుగా పనిచేసిన వారే. వీరంతా మరోసారి అదృష్టాన్ని పరీక్షించుబోతున్నారు. ఆ పార్లమెంట్ నియోజకవర్గమే మహబూబాబాద్. మూడు ప్రధాన పార్టీ నుండి పోటీ చేసేవారు ఎంపీలుగా చేయడంతోపాటు ముగ్గురు ఒకే సామాజికవర్గానికి చెందిన అభ్యర్థులు కావడంతో గెలుపు ఎవరిదనే ఉత్కంఠ నెలకొంది.మహబూబాబాద్ నియోజకవర్గంలో ముగ్గురి మధ్య పోటీ ఆసక్తికరంగా మారింది. ఈ నియోజక వర్గంలో ఆదివాసి గిరిజనులు, లంబాడీ గిరిజన ఓట్లు ఎక్కువ. అంతేకాకుండా మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అసెంబ్లీ నియోజక వర్గాలను కలుపుకొని ఉంది. ఇన్ని ప్రాధాన్యతలు ఉన్న ఈ నియోజకవర్గం లో ప్రధాన పార్టీలన్ని ఇక్కడినుంచి ప్రాతినిధ్యం వహించిన వారిని రంగంలోకి దింపాయి. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీగా, మంత్రిగా పనిచేసిన బలరాం నాయక్, బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత, బీజేపీ నుంచి మాజీ ఎంపీ సీతారాం నాయక్ లు బరిలో ఉన్నారు. దీంతో త్రిముఖ పోటీ నెలకొంది. వీరంతా గతంలో ప్రజలకు హామీల మీద హామీలు ఇచ్చిన వారే. బయ్యారం ఉక్కుఫ్యాక్టరీ, లంబాడీల 12 శాతం రిజ్వేషన్లు, పోడు భూములకు పట్టాలు ఇలా అనేక హామీలు ఇచ్చారు. ఇవ్వని నెరవేరాయా... పాత హామీలతో ప్రజల్లోకి వెళ్తారా అనేది ప్రచారం మొదలుపెడితే తెలియనుంది.మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోకి డోర్నకల్, మహబూబాబాద్, నర్సంపేట, ములుగు, పినపాక, ఇల్లంద, భద్రాచలం అసెంబ్లీ నియోజకర్గాలు వస్తాయి. ఇందులో నర్సంపేట తప్ప మిగితా ఆరు నియోజకవర్గాలు ఎస్టీ స్థానాలు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం మినహా ఆరు స్థానాలలో కైవసం చేసుకుంది. గెలుపే ఎవరి ధీమా వారే ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో ఆరుగురు ఎమ్మెల్యే లు కాంగ్రెస్ వారే కాబట్టి గెలుపు పై దీమాతో ఉన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అరు గ్యారెంటీలు విజయానికి బాటలు వేస్తాయనుకుంటున్నారు. ఇక బీఆర్ఎస్ విజయం తమదే అనే భావనలో ఉన్నారు. తెలంగాణ ఏర్పాటు అయిన నాటి నుండి మహబూబాబాద్ పార్లమెంట్ ప్రజలు రెండు సార్లు గెలిపించారని మూడవసారి సైతం గెలిపిస్తరని, 100 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలు కలిసివస్తాయనే దీమాలో ఉన్నారు. కాంగ్రెస్, బీ అర్ ఎస్ పార్టీ లను పక్కన పెట్టి ఈ సారి బీజేపీ కు పట్టంకడతారని, అసెంబ్లీ ఎన్నికలకు , పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ ని కోరుకుంటున్నారని కాషాయం పార్టీ భావిస్తోంది. ఇలా తమ బలాబలాలను బేరీజు వేసుకుని గెలువుకోసం వ్యూహాలతో ముందుకు సాగుతున్నారు మూడు పార్టీ అభ్యర్థులు.అత్యధికంగా ఎస్టీ ఓటర్లు ఉన్న పార్లమెంట్ స్థానం మహబూబాబాద్. ఎస్టీల్లో ఆదివాసి గిరిజనులు, లంబాడీ గిరిజనులు ఉంటారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ స్థానానికి పోటీ పెరిగింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీతారామ్ నాయక్ మొదటి ఎంపీగా గెలుపొందగా, మాలోత్ కవిత గత ఎన్నికల్లో ఎంపీగా గెలిచి ప్రస్తుతం సిట్టింగ్‌గా ఉన్నారు. అయితే రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఇప్పుడు ఎంపీ ఎన్నికలు అనూహ్యంగా ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం 14 లక్షల 28 వేల ఓట్లు ఉన్నాయి.2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌పై బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత సుమారు 1 లక్ష 46 మెజారిటీ గెలుపొందింది. కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ 3 లక్షల 15 వేల 445 ఓట్లు సాధించి రెండవ స్థానంలో నిలిచ్చారు. 25వేల 487 ఓట్లు సాధించి బీజేపీ అభ్యర్థి హుస్సేన్ నాయక్ ఐదవ స్థానంలోకి వెళ్లారు. రాష్ట్రంలో అధికారం లో ఉన్నామన్న ధీమాతో కాంగ్రెస్ ఉంది. అధికారాన్ని కోల్పోయిన 100 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేకత తోడు గులాబీ పార్టీ ఓటు బ్యాంక్ కలిసి వస్తుందనీ బీఆర్ఎస్ ఆలోచనలో ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలో ప్రజలు విగిపోవడంతో పాటు కేంద్రంలో ప్రజలు మోడీని కోరుకుంటున్నారని బీజేపీ ఆశాభావంలో ఉంది.

# వేగంగా కొనసాగుతున్న మూల్యాంకనం

హైదరాబాద్ : తెలంగాణ ఇంటర్మీడియెట్ పరీక్షలు పూర్తైన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు పరీక్షలు జరిగాయి. ఇక ఇప్పటికే ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం (స్పాట్ వాల్యుయేషన్) కూడా ప్రారంభమైంది. మూల్యాంకనం ప్రక్రియను ఇంటర్ బోర్డు మరింత కట్టుదిట్టంగా నిర్వహిస్తోంది. మూల్యాంకన కేంద్రాల్లో విధులకు హాజరయ్యే అధ్యాపకుల ఫోన్లను అనుమతించకూడదని ఇంటర్ బోర్డు ఆదేశించింది. కేంద్రాల్లోకి గతంలో ఫోన్లను అనుమతించడం వల్ల సమస్యలు తలెత్తాయని, ఆ సమస్యలు పునరావృతంకాకుండా వెంటనే స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాల్లోకి ప్రవేశించే ముందు అధ్యాపకులు తమ ఫోన్లను సెక్యూరిటీ గార్డులకు డిపాజిట్ చేయాలని బోర్డు సూచించింది. అలాగే పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం చేసే గదుల్లో సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేశారు. మూల్యాంకనం చేసే సమయంలో బయటి వ్యక్తులతో ఎలాంటి సంబంధాలకు తావు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మూల్యాంకనం చేసేందుకు సమాధాన పత్రాలు తీసుకున్నప్పటి నుంచి, తిరిగి సంబంధిత అధికారికి వాటిని ఇచ్చే వరకు హాలులోనే ఉండాలని సూచించింది. గదిని దాటి బయటకు వచ్చిన ప్రతిసారీ రిజిస్టర్‌లో నమోదు చేయాలని బోర్డు స్పష్టం చేసింది. విద్యార్థుల సమాధాన పత్రాల కోడింగ్ వ్యవస్థను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని, అక్రమాలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు బోర్డు తెలిపింది. అధ్యాపకులు పూర్తిచేసిన మూల్యాంకన పత్రాల వివరాలు ఎప్పటికప్పుడు రాష్ట్ర కార్యాలయానికి తరలించేలా ఏర్పాట్లు చేసినట్టు పేర్కొంది.

ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు 10 లక్షలకు పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షల మూల్యాంకనం కోసం రాష్ట్రవ్యాప్తంగా 16 కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 60 లక్షల పేపర్లు మూల్యాంకన కేంద్రాలకు చేరుకున్నాయి. వీటిని మూల్యాంకనం చేసేందుకు సబ్జెక్టుల వారీగా 20 వేల మంది అధ్యాపకులు ఈ ప్రక్రియలో నిమగ్నమయ్యారు.ఒక్కో అధ్యాపకుడు ఉదయం 15 పేపర్లు, సాయంత్రం 15 పేపర్లు చొప్పున.. రోజుకు కేవలం 30 పేపర్లు మాత్రమే మూల్యాంకనానికి ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు. నాణ్యమైన మూల్యాంకనం లక్ష్యంగా ఈ విధానాన్ని అవలంభిస్తున్నట్లు పరీక్షల విభాగం అధికారులు చెబుతున్నారు. మూల్యాకనం అనంతరం పది రకాలుగా పరీక్షించిన తర్వాతే ఆ మార్కులను ఆన్‌లైన్‌లో ఎంటర్ చేసేలా ఆదేశాలు జారీ చేశారు.

ఒకరు పొరపడ్డా, మరో ఎగ్జామినర్ దాన్ని పరిశీలించి విద్యార్థి మార్కులు కోల్పోయే అవకాశం లేకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఏప్రిల్ రెండో వారానికల్లా స్పాట్ పూర్తి చేసి, సాంకేతిక లోపాలుంటే మూడో వారంలో సరిచేసి, నాల్గవ వారంలో ఫలితాలు వెల్లడించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఒకవేళ ఆలస్యమైతే మే మొదటి వారంలో ఫలితాలు వెల్లడించే అవకాశం ఉన్నట్లు స్పష్టం చేశారు.

# ఖాకీ మాటున ట్యాపింగ్ దందా..

హైదరాబాద్ : వాళ్లు ఖాకీలు కాదు.. ఖతర్నాక్ రౌడీలు.. ప్రభుత్వ పెద్దలు చెప్పిందే వారికి వేదం. చట్టాన్ని చుట్టంగా మార్చుకొని.. ప్రజల కోసం కాకుండా.. అమాత్యుల కోసం పనిచేసి.. ఇప్పుడు కటకటాల్లోకి వెళ్లారు. అయితే ఖాకీ డ్రెస్‌ను అడ్డంగా పెట్టుకొని చేసిన దారుణాలు, దందాల గుట్టు రట్టైంది. విపక్ష నేతలనే కాదు.. ఇంకా చాలా అంశాలపై జరిగిందీ ఈ ట్యాపింగ్ దందా. అంతేకాదు కొందరు సూత్రధారుల పేర్లు కూడా బయటికి వచ్చాయి.ఇప్పటివరకు మనమనుకున్నదేంటి.. మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు విపక్ష నేతల ఫోన్లు ట్యాప్ చేశారు. కానీ విషయం మరింత ఉంది. తవ్వుతున్న కొద్ది అన్ని షాకింగ్ విషయాలే. ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న కీ ప్లేయర్లు కాగా.. ఈ ట్యాపింగ్ టీమ్‌కు కెప్టెన్లుగా వ్యవహరించింది. మాజీ చీఫ్ ప్రభాకర్ రావు.. మాజీ టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధా కిషన్‌రావు.. వీరు నేతల ఫోన్లు మాత్రమే కాదు. రియల్ ఎస్టేట్ పెద్దలు.. వ్యాపారులు, హవాలా చేసేవారిని కూడా.. టార్గెట్ చేసింది ఈ ట్యాపింగ్ ముఠా.ఏం చేస్తున్నారు? ఎవరిని కలుస్తున్నారు? తమ పార్టీ నేతలను ఏమైనా సంప్రదిస్తున్నారా? ఎవరెవరు ఏ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు? ఇలా కొన్ని డౌట్స్‌తనేతల ఫోన్లను ట్యాప్ చేశారనుకుందాం. కానీ రియల్ ఎస్టేట్ వ్యాపారులు, హవాలా దందా చేసే వారి ఫోన్లను ట్యాప్ చేయడం ఎందుకు? ఇప్పుడీ క్వశ్చనే కాస్త ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ఒక్కసారి ఫ్లాష్‌బ్యాక్‌లోకి అప్పుడు టీపీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డి ఆరోపణలను రిమైండ్ చేసుకోవాలి. ఇవే అప్పుడు ఆయన చేసిన అలిగేషన్స్. అప్పటి అలిగేషన్స్‌కు.. ఇప్పుడు బయటపడుతున్న విషయాలకు లింక్ ఉన్నట్టు అనిపిస్తోంది కదూ. ఫండ్స్ మరే ఇతర పార్టీకి వెళ్లకుండా అడ్డుకోవడం ఫస్ట్ టార్గెట్ అయితే.. ఆ ఫండ్స్ మొత్తం బీఆర్ఎస్‌కే రావడం సెకండ్ టార్గెట్. ఇదే కాన్సెప్ట్‌తో ట్యాపింగ్ దందా కొనసాగిందన్న ఆరోపణలకు ఇప్పుడు బలం చేకూరింది. 36 మంది రియల్ఎస్టేట్ బిల్డర్లు.. జ్యువెలరీ వ్యాపారుల ఫోన్లు ట్యాప్ అయ్యాయి. ఇదీ అఫిషియల్ ఇన్ఫర్మేషన్.. ఫోన్లు చేయడం.. డబ్బులు డిమాండ్ చేయడం.. ఫలానా నేతతో ఎందుకు మాట్లాడుతున్నావని బెదిరించడం. ఇవీ ఇప్పటి వరకు తెలిసిన విషయాలు.. మరిన్ని విషయాలు బయటికి రావాల్సి ఉంది.ప్రస్తుతం విచారణలో నోరు తెరుస్తున్నారు అధికారులు.. మాజీ చీఫ్ ప్రభాకర్ రావు చెప్తేనే ఫోన్ ట్యాప్ చేశారు. భుజంగరావు, తిరుపతన్న ఇచ్చిన నెంబర్స్ కూడా ట్యాప్ చేశాను. మా కాన్సన్‌ట్రేషన్ మొత్తం నేతల కదలికలు, నిధుల సమీకరణ.. సోసైటీ పెద్ద మనుషులుగా చలామణీ అవుతున్న కొందరి ఫోన్లు కూడా ట్యాప్ చేశాం. చేసిందంతా ఉన్నతాధికారులు చెప్పారనే.. ఇదీ పోలీసుల విచారణలో మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు చెప్పిన విషయాలు. అంతేకాదు హార్డ్ డిస్క్‌లు ఎందుకు పనికిరాకుండా డిస్ట్రాయ్ చేసి.. ఆ ముక్కలను వెళ్లి మూసీలో నిమజ్జనం చేశామన్నారు ప్రణీత్‌రావు.మరో కీలక అధికారి కూడా భుజంగరావు కూడా నోరు తెరుస్తున్నారు. బీఆర్ఎస్‌కు చెందిన ఓ కీలక నేత ఇచ్చిన నెంబర్స్‌ను మాత్రమే ట్యాప్ చేశాను. ఆ నేతలిచ్చిన నంబర్స్.. ప్రణీత్‌రావుకు.. ప్రణీత్‌రావు ఇచ్చిన ఇన్ఫోని.. మళ్లీ బీఆర్ఎస్ నేతకు అందించాడు. ఈ ఆపరేషన్ అంతా ఎలా జరిగిందో విచారణలో పూసగుచ్చినట్టు చెప్పారు భుజంగరావు.సో.. ఇద్దరి స్టేట్‌మెంట్స్‌ను చూస్తే.. బీఆర్ఎస్ నేతలు, ఖాకీ పెద్దలు, వీరి డైరెక్షన్‌లోనే జరిగింది ఈ దందా అంతా. ప్రస్తుతం రాధాకిషన్ రావు, ప్రభాకర్ రావులో యూఎస్‌లో ఉన్నారు. కానీ ఇక్కడ ఇన్వెస్టిగేషన్ మాత్రం ఆగడం లేదు. ఈ ట్యాపింగ్ వ్యవహారంలో వీళ్లంతా పాత్రధారులే.. సూత్రధారులు ఇంకా వేరే వాళ్లు ఉన్నారని. ఇప్పుడదే నిజమైంది. ప్రణీత్‌రావు నోటి నుంచి ఇప్పటికే పలువురు కీలక నేతల పేర్లు వచ్చాయని తెలుస్తోంది.బీఆర్ఎస్‌లో కీలకంగా ఉన్న ఆ నేతలకు త్వరలోనే నోటీసులు వెళ్లనున్నాయి. మరి వారి నోటి నుంచి ఎలాంటి ఆన్సర్స్ వస్తాయి. అనేది ఇప్పుడు కాస్త ఇంట్రెస్టింగ్‌గా మారింది.కానీ



ఇక్కడ సమాధానం రావాల్సిన కొన్ని ప్రశ్నలు ఉన్నాయి. వ్యాపారులను ఎందుకు బెదిరించారు? అలా బెదిరించి వసూలు చేసిన డబ్బులు ఎక్కడికి చేరాయి?ఎవరి డైరెక్షన్‌లో ఇదంతాజరిగింది ?అనేది ఇప్పుడు కాస్త ఇంట్రెస్టిం గ్‌గా మారింది. ప్రస్తుతం పోలీసుల స్పీడ్ చూస్తుంటే.. అతి త్వరలో వీటికి కూడా ఆన్సర్స్ బయటపడటం.. కొందరు గులాబీ పెద్దలు శ్రీకృష్ణజన్మస్థానానికి వెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది.



# భావోద్వేగాన్నే రేవంత్ నమ్ముకున్నారా...

హైదరాబాద్ : రాజకీయ నాయకులకు ముందు చూపు ఉండాలి. అధికారంలో ఉన్న వాళ్లకు అది మరింత ఎక్కువ ఉండాలి. వరుస ఎన్నికల్లో గెలిచినంత మాత్రాన చిరకాలం అధికారంలో ఉంటారని కాదు. బలమైన ప్రతిపక్షం లేకపోవడం వల్లే అధికారం దక్కుతోందని రాజకీయ పార్టీలు భావించాల్సి ఉంటుంది. ఇలా అంచనా వేయకపోవడం వల్లే మూడోసారి కేసీఆర్ తెలంగాణలో అధికారానికి దూరమయ్యారు. 2014, 2018 ఎన్నికల్లో వరుసగా విజయాలు సాధించి.. 2023 లో జరిగిన ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధించాల్సిన చోట బోల్తాపడ్డారు.. అప్పట్లో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీని చీల్చి చెండాడాడు. అయితే బిజెపి విషయంలో ఆ స్థాయిలో దూకుడు చూపించలేకపోయాడు. చివరికి మోడీతో పెట్టుకుని కొరివితో తల గోక్కున్నాడు. రాజకీయాలలో కేసీఆర్ అపర చాణక్యుడని చాలా మంది అంటారు. రాజకీయాల్లో ఆయనను మించిన తలపండిన నాయకుడు లేడని కొనియాడుతుంటారు. కానీ ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆయన రాజకీయ చాణక్యం పనికి రాలేదు. తలపండిన ఆయన అనుభవం అక్కరకు రాలేదు. ఈడా బోడా? రా.. అని సవాల్ విసిరితే.. ఈడీ వచ్చింది. తన కూతుర్ని అరెస్టు చేసి తీసుకెళ్లింది. పది రోజులపాటు కస్టడీలో ఉంచుకుంది. తర్వాత ఏం చేస్తుందనేది ఇప్పటికీ అంతు పట్టడం లేదు. ఒకవేళ కేసీఆర్ నడుము ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మోడీని సరిగ్గా అంచనా వేసి ఉంటే.. పకడ్బందీగా ప్రణాళికలు అమలు చేసి ఉంటే.. కేసీఆర్‌కు ఈ రోజున ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదని రాజకీయ విశ్లేషకులు భావన. “కానీ ఏం చేస్తాం.. అప్పుడు చెబితే కేసీఆర్ వినిపించుకోలేదు.. ఇప్పుడు చెప్పినా ఉపయోగం లేదని” ఆ పార్టీ నాయకులు నిట్టూర్చుతున్నారు.ఇక గతంలో కేసీఆర్ చేసిన తప్పునే ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నారనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు యాంటీ కేసీఆర్, యాంటీ బీఆర్ఎస్ కోణంలో మాత్రమే రేవంత్ రెడ్డి తన పరిపాలన కొనసాగిస్తున్నారు. ఇంతవరకు ఆయన నరేంద్ర మోడీపై ఒకటి లేదా రెండుసార్లు మాత్రమే విమర్శలు చేశారు. పార్లమెంటు ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైనప్పటికీ రేవంత్ రెడ్డి ఇంతవరకు యాంటీ మోడీ కోణంలో ప్రచారం చేయలేదు. దీనివల్ల జరిగే నష్టం ఏ స్థాయిలో ఉంటుందో కళ్ళ ముందు కేసీఆర్ రూపంలో సజీవ సాక్ష్యం కనిపిస్తూనే ఉంది. అలాంటప్పుడు రేవంత్ రెడ్డి ఎంత త్వరగా మేలుకుంటే అంత మంచిది. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందనే ఊహాగానాలు వ్యక్తమౌతున్న నేపథ్యంలో.. రేవంత్ రెడ్డి ఎంత జాగ్రత్త పడితే అంత మంచిది.. ప్రస్తుతం రేవంత్ వ్యవహరిస్తున్న యాంటీ కేసీఆర్, యాంటీ బీఆర్ఎస్ దీర్ఘకాలం ప్రజల్లో భరోసా ఇవ్వలేవు. కొంతకాలం వరకు భావోద్వేగాలతో రాజకీయాలు నడపొచ్చు. గత ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాల మీద బండి లాగించవచ్చు. కానీ అంతిమంగా ప్రభుత్వం ఏం చేసిందనేదే ప్రజలు చూస్తారు. అంతేకాదు కేవలం కేసీఆర్ మీద టార్గెట్ చేస్తే.. బీజేపీని ఎందుకు ప్రశ్నించడం లేదనే మాట కచ్చితంగా ప్రజల నుంచి వస్తుంది. అలాంటి ప్రశ్న ఎదురుగాకముందే తన చేతుల్లో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డి పై ఉంటుంది. పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన తర్వాత భారతీయ జనతా పార్టీ నిశ్శబ్దంగా ఉంటుందనేది అనుమానమే. మహారాష్ట్రలో ఆర్జేడీ శివసేనలో చీలికలు తెచ్చింది. బీహార్లో పాగా వేసింది. కర్ణాటకలో కాంగ్రెస్ కింద మంటలు పెడుతూనే ఉంది. తమిళనాడులో స్టాలిన్ ప్రభుత్వాన్ని స్టాలిన్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టింది. కేరళ ప్రభుత్వాన్ని అదును చూసి దెబ్బ కొడుతోంది. సో ఎటు చూసుకున్నా మోడీ రాజసూయ యాగం దూకుడుగానే కొనసాగుతోంది. మరి దీనిని రేవంత్ ఎలా తట్టుకుంటారనేది చూడాల్సి ఉంది.అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ వ్యతిరేక ప్రచారం కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చింది. పార్లమెంట్ ఎన్నికల్లోనూ అదే ప్రచారం కొనసాగిస్తామంటే ప్రజలు ఒప్పుకునే పరిస్థితి ఉండదు. ఎందుకంటే రాష్ట్రానికి, పార్లమెంటు ఎన్నికలకు చాలా వ్యత్యాసం ఉంటుంది.

# ఫోన్ ట్యాపింగ్ బాధితులు ఒక్కటవ్వాలి

హైదరాబాద్ : ప్రస్తుతం తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశమవుతోంది. తీగ లాగితే డొంక కదిలినట్టు.. ఈ కేసులో ఎంతోమంది ఉన్నతాధికారులు, రాజకీయ నాయకుల పాత్ర ఉన్నట్టు రోజుకో వార్త వినిపిస్తోంది. అయితే ఏకంగా సీఎం రేవంత్ పై ట్యాపింగ్ జరిగిందని ఆరోపణలు రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం సీరియస్ గా తీసుకున్నట్టు తెలుస్తోంది. అయితే ఈ నేపథ్యంలో తాజాగా మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు రఘు నందన్ రావు రియాక్ట్ అయ్యారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై బీజేపీ నేత రఘునందన్‌రావు రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేశారు. ఈ కేసులో బీఆరఎస్ నాయకుల పాత్ర లేకుండా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సాధ్యం కాదన్నారాయన. దీనిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరారు రఘునందన్‌రావు. మునుగోడు ఉప ఎన్నిక సమయంలోనూ ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఆరోపించారు రఘునందన్‌రావు. దీనిపై ప్రస్తుతం అధికారపార్టీలో ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, గడ్డం వివేక్ కూడా డీజీపీకి ఫిర్యాదు చేయాలని కోరారు. ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేతలను కూడా విచారించాలని డిమాండ్ చేశారు. అప్పటి అధికార నాయకుల ప్రమేయం లేకుండా ట్యాపింగ్ ఎలా సాధ్యమని రఘునందన్ ప్రశ్నించారు. భద్రతమాదే, బాధ్యత మాదే అంటున్న పోలీసులు చర్యలు తీసుకోరా? అని రఘునందన్ రావు ప్రశ్నించారు. కాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై రియాక్ట్ అయ్యారు. ఇవాళ తెలంగాణ భవన్ లో జరిగిన మల్కాజ్ గిరి నియోజకవర్గ నేతల సమావేశంలో ఈ వ్యవహారంపై స్పందించారు. ఒకరివో.. ఇద్దరివో ఫోన్ ట్యాప్ కావచ్చునని.. అంత మాత్రాన బీఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేయడం కరెక్ట్ కాదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల హామీల అమలును పక్కకు పెట్టి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని అంతర్జాతీయ కుట్రగా మలిచే ప్రయత్నం చేస్తుందని, దమ్ముంటే విచారణ చేపట్టాలని కేటీఆర్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# ఎన్నికలకు దూరంగా కల్వకుంట్ల ఫ్యామిలీ



హైదరాబాద్ : మారిన రాజకీయ పరిణామాలతో దేశవ్యాప్తంగా విస్తరించాలని ప్రస్తుత ఉద్యమ పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితి.. బీఆర్ఎస్‌గా మారింది. రాజకీయాలే పరమావధిగా అవిర్భవించిన పార్టీ చరిత్రలో తొలిసారిగా పార్టీ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కుటుంబం లోక్‌సభ ఎన్నికలకు దూరంగా ఉంటోంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, అతని కుటుంబ సభ్యుల్లో ఎవరో ఒకరు 2004 నుండి ప్రతి పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తూనే ఉన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆయన కుమారుడు కేటీ రామారావు, కేసీఆర్ మేనల్లుడు టి.హరీష్ రావుల్లో ఎవరో ఒకరు ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయవచ్చని ఊహాగానాలు వచ్చాయి. అయితే ఆ ముగ్గురు ఎమ్మెల్యేల్లో ఒక్కరు కూడా ఎన్నికల బరిలోకి దిగలేదు. గతంలో ఎంపీగా గెలిచిన కవిత లిక్కర్ స్కామ్ కేసుతో ఈసారి ఎన్నికలకు దూరంగా ఉన్నారు. నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి 2019 ఎన్నికల్లో ఓడిపోయిన కేసీఆర్ కుమార్తె కె.కవిత ఈసారి పోటీ చేయడం లేదు. తెలంగాణ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యురాలిగా ఉన్న ఆమెను ఇటీవల ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ స్కామ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసి తీహార్ జైలుకు పంపించింది. ఈసారి లోక్ సభ ఎన్నికల్లో మొత్తం 17 స్థానాలకు బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థులను ప్రకటించింది. 2001లో తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించారు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు. తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసిన కేసీఆర్ 2004లో కరీంనగర్ నుంచి లోక్‌సభకు ఎన్నికై కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వంలో కేంద్ర మంత్రి అయ్యారు. 2006, 2008లో జరిగిన ఉప ఎన్నికల్లో ఆయన అదే స్థానాన్ని నిలబెట్టుకున్నారు. 2009లో కేసీఆర్ మహబూబ్‌నగర్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఈ కాలంలోనే తెలంగాణ రాష్ట్ర లక్ష్యాన్ని సాధించడంలో విజయం సాధించారు. 2014లో తెలంగాణలో టీఆర్ఎస్ తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారు. మరోసారి అసెంబ్లీకి ఎన్నికైన ఆయన కుమారుడు, మేనల్లుడు ఆయన కేబినెట్‌లో మంత్రులు అయ్యారు. ఏకకాలంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ కూతురు కవిత నిజామాబాద్ నుంచి లోక్ సభకు ఎన్నికయ్యారు. 2018లో టీఆర్ఎస్ అధికారాన్ని నిలబెట్టుకోగా, 2019 ఎన్నికల్లో నిజామాబాద్ లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ చేతిలో కవిత ఓడిపోయారు. ఆ తర్వాత ఆమె శాసనమండలికి ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ చేతిలో అధికారాన్ని కోల్పోయింది. మే 13న ఎన్నికలు జరగనున్న మొత్తం 17 స్థానాలకు అభ్యర్థులను బీఆర్ఎస్ ప్రకటించింది. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమతూకం పాటించామని ఆ పార్టీ పేర్కొంది. అభ్యర్థుల ఎంపికలో కేసీఆర్ సామాజిక సమీకరణలను పరిశీలించి, తద్వారా అన్ని వర్గాల విశ్వాసాన్ని పొందేలా అభ్యర్థుల ఎంపిక చేసినట్లు గులాబీ పార్టీ నేతలు తెలిపారు. అభ్యర్థుల జాబితాను పరిశీలిస్తే వెనుకబడిన కులాల నుంచి ఆరుగురు, షెడ్యూల్డ్ కులాల నుంచి ముగ్గురికి, షెడ్యూల్డ్ తెగల నుంచి ఇద్దరికి, ఇతర కులాల నుంచి ఆరుగురికి బీఆర్ఎస్ టికెట్లు దక్కాయి. 2019లో తొమ్మిది స్థానాలను కైవసం చేసుకున్న బీఆర్ఎస్ ముగ్గురు సిట్టింగ్ ఎంపీలు ? నామా నాగేశ్వరరావు (ఖమ్మం), మాలోత్ కవిత (మహబూబాబాద్), మన్నె శ్రీనివాస్ రెడ్డి (మహబూబ్‌నగర్)లకు మరోసారి అవకాశం కల్పించింది. ఐదుగురు సిట్టింగ్ ఎంపీలు ఇతర పార్టీలకు ఫిరాయించగా, ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఒక సిట్టింగ్ ఎంపీ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఇక ప్రజల మద్దతున్న నాయకులను ఎంపిక చేయడం ద్వారా, ప్రత్యర్థులతో పోలిస్తే వీరికి మంచి అవకాశాలు ఉన్నాయని బీఆర్ఎస్ భావిస్తోంది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని, ఈ భావన మరింత బలపడుతోందని గులాబీ పార్టీ విశ్వసిస్తోంది. ఈ నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికల్లో తన విజయాన్ని నమోదు చేసేందుకు పార్టీ సన్నాహాలు చేస్తోంది. కొంతమంది అభ్యర్థులు ఇప్పటికే నియోజకవర్గాల్లో పర్యటించి ప్రజలకు చేరువయ్యే ప్రయత్నం చేస్తున్నారు. తమకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని గులాబీ పార్టీ పేర్కొంది. అన్ని నియోజకవర్గాల్లో విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజల ఆదరణ పొందేందుకు పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు సన్నద్ధమవుతున్నారు. ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ త్వరలో నియోజకవర్గాల్లో పర్యటించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు.

# పొంచి ఉన్న నీటి గండం

## - సమ్మర్‌కు ముందే త్రాగు నీటి కష్టాలు



హైదరాబాద్ : వేసవి ప్రారంభంలోనే తెలంగాణలో తాగు, సాగు నీటి కష్టాలు మొదలయ్యాయి. సాగుకు నీళ్లు అందక పొలాలు ఎండిపోతున్నాయి. ఇక ప్రధాన నగరాల్లో తాగు నీటి ఇబ్బందులు మొదలయ్యాయి. ప్రజలు నీటి ట్యాంకర్లపై ఆధారపడుతున్నారు. కర్ణాటకలో నీటి కష్టాలు తీవ్రంగా ఉన్నాయి. ఆ రాష్ట్ర రాజధాని బెంగళూరులో అయితే తాగునీటికి మరింత ఇబ్బంది పడుతున్నారు ప్రజలు. భూగర్భ జలాలు అడుగంటిపోతుండడంతో... అధికంగా నీళ్లు వినియోగిస్తే ప్రభుత్వం జారిమానా విధించే స్థాయికి వచ్చిందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. కృష్ణా నది తీరంగా క్రాఫ్ హాలీడే ప్రకటించారు. ఎగువ నుంచి కృష్ణా నదికి నీరు రాకపోవడంతో తెలంగాణలో నీటి సమస్యలుఉద్ధృతం అవుతున్నాయి. గోదావరి పరీవాహకంలో సైతం ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయి. గత ఏడాది వర్షాలు బాగానే కురిసినా.... జలాశయాలు(, డ్యాంలు, చెరువుల్లో నీటిమట్టం క్రమంగా తగ్గిపోతుంది. కాలువ నుంచి నీరు అందకపోవడంతో రైతులు బోర్లపైనే ఎక్కువ ఆధారపడుతున్నారు. దీంతో ఉపరితల జలవనరులు తగ్గిపోతున్నాయి. ఎండలు తీవ్రంగా ఉండడంతో జలశయాల్లో నీటి వనరులు తగ్గడానికి ఓ కారణంగా కనిపిస్తోంది. వేసవిలో సాధారణం కంటే నీటి వినియోగం ఎక్కువగా ఉంటుంది. పైగా ఎండల తీవ్రతకు నీటి వనరులు తగ్గుతుంటాయి. తెలంగాణలో ప్రస్తుతం నీటి సమస్యలుప్రారంభం అయ్యాయి. రాష్ట్రంలో నీటి వినియోగం భారీగా పెరుగుతోంది. జలశయాల్లో నీరు తగ్గుతుండడంతో... అధికారులు తాగునీటికి ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో సాగుకు నీరు అంతంత మాత్రంగానే అందుతోంది. దీంతో పంటలు సాగు చేసిన రైతులు...బోర్లపై ఆధారపడుతున్నారు. కృష్ణా నదిపరీవాహకంలో ఈ ఏడాది వర్షాలు తగినంత పడలేదు. దీంతో ఎగువ నుంచి వచ్చే నీటి ప్రవాహం తగ్గింది. ఎగువ నుంచి జూరాలకు 154 టీఎంసీలు, శ్రీశైలానికి 115 టీఎంసీలు మాత్రమే వచ్చాయి. నారాయణపూర్ జలశయంలో ప్రస్తుతం 20 టీఎంసీలు నిల్వ ఉండగా.... వేసవి నీటి ఎద్దడిని తట్టుకునేందుకు తెలంగాణకు కనీసం 5 టీఎంసీలు నీరు దిగువకు విడుదల చేయాలని కర్ణాటకను( కోరాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. జూరాల జలాశయంలో నీళ్లు అడుగంటుతున్నాయి. జూరాల కింద పంటలు ఎండిపోతున్నాయి. వానాకాలం తర్వాత కర్ణాటక నుంచి జూరాలకు కనీసంర 2.5 టీఎంసీల నీరు వచ్చేది కానీ ఈ ఏడాది నీరు రాలేదు. దీంతో జూరాలలో నీటి మట్టం క్రమంగా తగ్గుతోంది. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో లోపాల కారణంగా... ఈ ప్రాజెక్టుల్లో నీటిని ఖాళీ చేశారు. మేడిగడ్డ పిల్లర్లుకుంగడంతో...నీటిని దిగువకు వదిలేస్తున్నారు. అన్నారం బ్యారేజీలోనూ బుంగల కారణంగా నీటిని దిగువకు వదిలేశారు. ప్రస్తుతం ఎత్తిపోతలు నిలిచిపోవడంతో... ఎల్లంపల్లి, మిడ్, లోయర్ మానేరుల్లో నీటి మట్టాలు అడుగంటాయి. గత కొన్ని రోజులుగా ఈ జలశయాల కింద సాగు, తాగునీటి అవసరాలకు పెద్దఎత్తున నీటిని వినయోగిస్తున్నారు. శ్రీరామసాగర్, మిడ్ మానేరు, లోయర్ మానేరు( నుంచి నీటి వినియోగం పెరిగింది. ఈ ప్రాజెక్టుల పరిధిలో నీటి సమస్యలు తలెత్తున్నాయి. ఈ జలశయాల దిగువన ఉన్న పొలాలకు సాగు నీరు అందకపోవడం పంటలు ఎండిపోతున్నాయి. తెలుగు రాష్ట్రాలకు కీలకమైన శ్రీశైలం ప్రాజెక్టులో కూడా నీటి మట్టం వేగంగా తగ్గిపోతుంది. నదిలో ఇసుక మేటలు కనిపిస్తున్నాయి. శ్రీశైలం జలాశయంలో ప్రస్తుత నీటి మట్టం 810.80 అడుగులకు చేరుకుంది. నాగార్జునసాగర్ తో కూడా నీటి మట్టాలు వేగంగా తగ్గుతున్నాయి. హైదరాబాద్, కరీంనగర్, యాదాద్రి సహా పలు జిల్లాల్లో తాగునీటికి ప్రజలుఇబ్బంది పడుతున్నారు. భూగర్భజలాలు తగ్గిపోవడంతో... తగినంత తాగునీరు దొరక్క నగరాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవి ఆరంభంలోనే ఎండలు తీవ్రంగా ఉండడంతో నీటి సమస్యలు తలెత్తుతున్నాయని అధికారులు అంటున్నారు. మార్చి నెల నాటికే భూగర్భజలాలు గణనీయంగా తగ్గిపోయాయి. చెరువులు, కాలువలు ఎండిపోతుంటే... నదుల్లో సైతం నీరు వేగంగా తగ్గిపోతుంది. ఉపనదుల్లో చుక్క నీరు కనిపించడలేదు. తెలంగాణ వ్యాప్తంగా 142 పట్టణాల్లో నీటి లభ్యత గణనీయంగా తగ్గిందని అధికారులు అంటున్నారు. మార్చి నాటికే పరిస్థితి ఇలా ఉంటే ఇక రాబోయే రెండు నెలల్లో తాగునీటి సమస్యలు తీవ్రం అవుతాయని పట్టణ వాసులు ఆందోళన చెందుతున్నారు. ఏప్రిల్, మే నెలల్లో తాగునీటి సమస్యలు తీవ్రం కాకముందే ప్రభుత్వం క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తం చేసింది.

# ఈడీకి ఢిల్లీ హైకోర్టు నోటీసులు

న్యూఢిల్లీ : ఈడీ అరెస్టుని, కస్టడీని సవాల్ చేస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. జస్టిస్ స్వర్ణ కాంత శర్మ ఈ పిటిషన్‌పై విచారణ జరిపారు. ఈడీకి నోటీసులు పంపుతామని వెల్లడించారు. అయితే...కేజ్రీవాల్ తరపున న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ మాత్రం దాన్ని సున్నితంగా తిరస్కరించారు. ఈడీ కావాలనే విచారణలో జాప్యం చేస్తోందని ఆరోపించారు. కేజ్రీవాల్‌కి వెంటనే ఊరటనిచ్చేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. అటు ఈడీ తరపున న్యాయవాదులూ తమ వాదన వినిపించారు. కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్ కాపీ తమకు ఆలస్యంగా అందిందని, దీనిపై పూర్తి స్థాయి వివరణ ఇచ్చేందుకు మూడు వారాల సమయం కావాలని కోరారు. ఆ బెయిల్ పిటిషన్‌ని ఈడీ వ్యతిరేకించింది. సరైన విధంగా విచారణ జరపకుండానే కేజ్రీవాల్‌ని అరెస్ట్ చేశారంటూ ఆయన తరపున న్యాయవాది వాదించారు. కావాలనే లోక్‌సభ ఎన్నికల ముందు అరెస్ట్ చేశారని ఆరోపించారు. మనీలాండరింగ్ యాక్ట్‌లోని సెక్షన్ 50 కింద కేజ్రీవాల్ నుంచి ఈడీ ఎలాంటి వాంగ్మూలం తీసుకోలేదని అభిషేక్ సింఘ్వీ వాదించారు. కేవలం ఆరోపణల ఆధారంగా ఆయనను అరెస్ట్ చేశారని అసహనం వ్యక్తం చేశారు. మానవహక్కుల్ని ఉల్లంఘించి తనను అరెస్ట్ చేశారంటూ కేజ్రీవాల్ తన పిటిషన్‌లో ప్రస్తావించారు. నేరాన్ని నిరూపించడంలో ఈడీ విఫలమైందని తేల్చి చెప్పారు. ఎలాంటి విచారణ జరపకుండానే అరెస్ట్ చేయడాన్ని చూస్తుంటే..ఇది కచ్చితంగా రాజకీయ కుట్రలాగే కనిపిస్తోందని ఆరోపించారు.

దీన్ని దృష్టిలో పెట్టుకుని తనను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అయితే..దీనిపై తరవాత విచారణ చేపడతామని కోర్టు వెల్లడించింది. ఈడీ మూడు వారాల సమయం అడగడాన్నీ కేజ్రీవాల్ లీగల్ టీమ్ వ్యతిరేకించింది. అక్రమంగా అరెస్ట్ చేయడమే కాకుండా ఇలా గడువు అడిగి అనవసరంగా విచారణని జాప్యం చేస్తున్నారని మండి పడింది. రాజ్యాంగం కల్పించిన హక్కుల్నీ అణిచివేసే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని అసహనం వ్యక్తం చేసింది. అంతకు ముందు తన అరెస్ట్‌ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు కేజ్రీవాల్. ఆ తరవాత వెనక్కి తీసుకున్నారు. ముందు హైకోర్టులో తేల్చుకుంటానని వెల్లడించారు. ఇక ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఈడీ అధికారులు పలువురు ఆప్ నేతల ఇళ్లలో సోదాలు కొనసాగిస్తున్నారు.

# మెదక్ అంటే బీఆర్ఎస్ కు కంచుకోట

## వెంకట్రామరెడ్డి ఘన విజయం ఖాయం

**- తెలంగాణ కు అన్యాయం చేసిన కాంగ్రెస్ , బీజేపీ**

**- తెలంగాణ నిలవాలంటే బీఆర్ఎస్ గెలవాలి - మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు**



సంగారెడ్డి : మెదక్ అంటేనే గులాబీ కి కంచుకోట అని, వొచ్చే మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో మాజీ కలెక్టర్ వెంకట్రామరెడ్డి ఘన విజయం ఖాయమన్నారు.. మెదక్ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా సంగారెడ్డి లోని పిఎస్ఆర్ గార్డెన్స్ లో జరిగిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. 3 ఏళ్ళు దుబ్బాక ఎమ్మెల్యే గా పనిచేసిన రఘునందన్ రావు పని మంతుడైతే ఎందుకు చిత్తుగా ఓడగొట్టారని ఆయన ప్రశ్నించారు..దుబ్బాకలో ఓడి పోయిన బీజేపీ అభ్యర్థి మెదక్ లో ఎలా గెలుస్తారని ఆయన ప్రశ్నించారు.. 100 రోజుల్లో ఇస్తామన్న హామీలు ఏమయ్యాయి అని కాంగ్రెస్ ప్రభుత్వం ను ప్రశ్నించారు.. డిసెంబర్9న 2 లక్షల మాఫీ అన్నారు.. ఇంత వరకు ఋణమాఫీ జరుగలేదు..రేగోడ్ లో రుణాలు తీర్చాలని రైతులను బ్యాంక్ అధికారులు వేధిస్తున్నారు.. రైతుబంధు, కౌలు రైతులకు15 వేలు, రైతు కూలీలకు రూ 12 వేలు ఇస్తామన్నారు..కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసుదు అంటే..మోస పోయినట్లే అవుతుందన్నారు.. మోసం చేసిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి..చోటే బాయ్ బడే బాయ్ కథలు మనం చూసినం కదా..గుజరాత్ తరహా తెలంగాణ చేస్తా అన్నాడు...బీజేపీ తో రేవంత్ రెడ్డి ములాఖత్ అయ్యాడన్నారు. బీజేపీ మైనారిటీ లను మోసం చేసిందన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వంలో మైనారిటీ లకు మంత్రి పదవి లేదన్నారు.. ఇమామ్ మొజం లకు జీత భత్యాలు ఇవ్వడం జరిగిందని, రంజాన్ సందర్భంగా తోఫా ను అందజేయడం జరిగిందని, నేడు కాంగ్రెస్ నిలిపి వేసిందన్నారు..మహాలక్ష్మి పథకం లో 2500 ఏమైందన్నారు..వృద్ధులకు నెలకు 4వేల పించన్ ఏమైందన్నారు..సంగారెడ్డి నియోజకవర్గంలో 50 వేల మందికి కేసీఆర్ పించన్ ఇవ్వడం జరిగిందని, వారి దగ్గరికి వెళ్లి కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టి ఓట్లు వేయించుకోవలన్నారు.. కాంగ్రెస్ వొచ్చిన తర్వాత180 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఆటోడ్రైవర్ల ఆత్మహత్య లు చేసుకున్నారన్నారు.నాడు కేసీఆర్ కరోనా ఉన్నా రైతుబంధు ఇవ్వడం జరిగిందన్నారు..వడ్ల కు రూ 500 బోనస్ కోసం కాంగ్రెస్ వాళ్ళను నిలదీయాలన్నారు..నిరుద్యోగులకు భృతి ఇవ్వడం లేదు..ప్రాజెక్టుల గేట్లు తెరిచి పంటలను కాపాడాలని, ప్రతిపక్ష పార్టీల కోసం గేట్లు తెరవడం కాదన్నారు..కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలన్నారు..కేసీఆర్ సెక్యులర్ నాయకుడని, అన్ని వర్గాలకు అండగా నిలుస్తుందన్నారు.. ప్రతిపక్ష పార్టీలపై బీజేపీ కక్ష సాధింపు కార్యక్రమం చేపడుతుందన్నారు..ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, కవితల అరెస్టు అందులో బాగమేనన్నారు. ఒక్క మెడికల్ కళాశాల ఇచ్చిందా బీజేపీ, సంగారెడ్డి లో మెడికల్ కళాశాల ఇచ్చింది కేసీఆర్ కదా అని ఆయన గుర్తు చేశారు..

**మనసున్న మహారాజు వెంకట్రామరెడ్డి**

ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తూనే ప్రజల కోసం ఎంతో ప్రేమ ఆప్యాయతలతో పనిచేసాడన్నారు..2014లో సంగారెడ్డి లో జాయింట్ కలెక్టర్ గా ఉన్నప్పుడు తల్లిదండ్రులు అనారోగ్యంతోఇద్దరు చనిపోతే రాధారమణిలు కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు. చేస్తే దత్తత తీసుకొని అదుకున్నాడు.. ఒక అమ్మాయి వివాహం కూడా తానై చేసాడన్నారు.. వెంకట్రామరెడ్డి ప్రజల మనిషని,ఘన విజయం అందించాలన్నారు..

# ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

**- బ్యాంకులకు పంట రుణాలు చెల్లిస్తామని ప్రభుత్వం గ్యారెంటీ ఇవ్వాలి**

**- కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్**



మానకొండూర్ : రైతులు ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంటలు సాగు నీళ్లు లేక ఎండిపోతుంటే రైతులు కన్నీరు పెడుతున్నారని... కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇతర పార్టీల నాయకులను పార్టీలో చేర్చుకునే సమయం ఉంటుంది కానీ...ఎండిన పంటలను పరిశీలించి,రైతులకు ధైర్యం చెప్పే సమయం కూడా లేదా అని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. మానకొండూర్ నియోజకవర్గం లోని బెజ్జంకి మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ఎండిన పంట పొలాలను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజ్ కుంగిన పిల్లర్ల వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం కాఫర్ డ్యాం నిర్మాణం చేసినట్లయితే ఇప్పుడు కరువు వచ్చే పరిస్థితి ఉండేది కాదని...గోదావరి నదిలో ప్రభుత్వ అసమర్థత కారణంగా రోజుకు 5000ల క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోతున్నామని పేర్కొన్నారు. గత పదేళ్ల కాలంలో తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఎర్రటి ఎండల్లో కూడా కాల్వల ద్వారా చెరువులకు నీళ్లు విడుదల చేయించడంలో పంటలు ఎండలేదని....కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే పంటలు ఎండిపోయాయని పేర్కొన్నారు. అధికారంలోకి రాగానే డిసెంబర్ 9 నాడు 2లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేయడంతో రైతులు పంట రుణాలు తీసుకున్నారని, ఇప్పుడు బ్యాంకు అధికారులు ప్రభుత్వంతో సంబంధం లేదు..తీసుకున్న రుణాలు కట్టాలని రైతుల ఇంటికి వెళ్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం 2లక్షల రుణమాఫీ చేయాలని..బ్యాంకు అధికారులు రైతుల వద్దకు వెళ్లకుండా ప్రభుత్వం బ్యాంకులకు రుణాలు చెల్లిస్తామని గ్యారంటీ ఇవ్వాలని...దీనికి సబంధించిన జీవోలను విడుదల చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు రైతుల ఇళ్ల వద్దకు బ్యాంకు అధికారులు వచ్చే వారని....మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ పాలన చూస్తుంటే పాత రోజులు గుర్తుకు వస్తున్నాయని అన్నారు. ప్రజలు మార్పు కోరుకున్నది మంచి చేస్తారని అనుకున్నారని...కానీ ఇలా మోసాగిస్తారని ప్రజలు అనుకోలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎండిన పంటలకు ఎకరాకు 25వేల చొప్పున పంట నష్ట పరిహారం ఇవ్వాలని...రైతులను ప్రభుత్వం ఆగం చేయొద్దని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2లక్షల రుణమాఫీ, రైతులకు క్వింటాలుకు 500ల బోనస్ వంటి హామీలను అమలు చేసేంత వరకు రైతుల పక్షాన పోరాటం చేస్తామని...రైతులు అధైర్యపడొద్దని అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు లింగాల లక్ష్మణ్, శ్రీనివాస్ గుప్త, బోయినపల్లి శ్రీనివాస్ రావు, తిరుపతి రెడ్డి, రాజిరెడ్డి, తిరుపతి రెడ్డి, కచ్చు రాజయ్య, మోహన్, సుదర్శన్, తిరుపతి, సాయి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దానం నాగేందర్ పార్టీ మారడంపై హైకోర్టులో పిటిషన్

హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ తరపున అసెంబ్లీ టికెట్‌పై విజయం సాధించిన దానం నాగేందర్ ఈ మధ్య కాలంలో కాంగ్రెస్( పార్టీలో చేరారు. ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి గతేడాది జరిగిన ఎన్నికల్లో కారు గుర్తుపై పోటీ చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాకపోవడంతో ఆయన ఈ మధ్యే కాంగ్రెస్ పార్టీలో చేరారు. రేవంత్ రెడ్డి, దీప్‌దాస్‌మున్షీ నేతృత్వంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దానం నాగేందర్ బీఆర్ఎస్ తరఫున విజయం సాధించి ఇప్పుడు కాంగ్రెస్‌పార్టీలో చేరడంపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఆయనపై అనర్హత వేటు వేయాలని రాజు యాదవ్ అనే వ్యక్తి పిల్ వేశారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి... రాజీనామా చేయకుండా పార్టీ మారడం చట్ట విరుద్ధమని అందుకే చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో రాజు పేర్కొన్నారు. దానంపై చర్యలు తీసుకునేలా స్పీకర్‌ను ఆదేశించాలని హైకోర్టుకు విన్నవించారు. అనర్హత వేటు వేసేలా ఆదేశాలు ఇవ్వాలని రిక్వస్ట్ చేశారు. దీన్ని విచారణకు హైకోర్టు అంగీకరించింది. ఈ పిటిషన్ రేపు విచారణకు వచ్చే అవకాశం ఉంది. కారు గుర్తుపై ఖైరతాబాద్ నుంచి విజయం సాధించిన దానం నాగేందర్... ఈ మధ్య కాలంలోనే కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన చేరిన తర్వాత సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ ప్రకటించింది. దీన్ని కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా తప్పుపడుతున్నారు. అవకాశవాదులకు పదువులు ఇవ్వడం మంచి సంకేతాలు కావని కామెంట్ చేస్తున్నారు. దానం చేరిక అటు కాంగ్రెస్ ఇటు బీఆర్ఎస్‌లో కూడా విమర్శలు కారణమైంది. సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానంపై రివ్యూ చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం తీవ్ర విమర్శలు చేశారు. దానం నాగేందర్ పచ్చి అవకాశవాది అని ఆరోపించారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా ఉండే వాళ్లే నిజమైన నాయకులు అని అధికారంలో ఉన్నప్పుడు ఎంజాయ్ చేయడానికి వచ్చి వెళ్లిపోయే వాళ్లను ప్రజలు నమ్మబోరని అన్నారు. దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేసే వరకు పోరాడుతామన్నారు కేటీఆర్.

స్పీకర్ నిర్ణయం తీసుకోకుంటే కోర్టుల్లో కేసులు వేస్తామన్నారు. కచ్చితంగా ఆయనపై అనర్హత వేటు పడుతుందని చెప్పుకొచ్చారు కేటీఆర్. కేటీఆర్ చేసిన విమర్శలపై దానం నాగేందర్ కూడా ఘాటుగా రియాక్ట అయ్యారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎలాంటి తప్పుడు పనులే చేయలేదని అలా అని నిరూపించాలని సవాల్ చేశారు. కేసీఆర్ గొప్ప నాయకుడేనని కానీ ఆయన పక్కన ఉన్న వాళ్లే చెడగొడుతున్నారని కామెంట్ చేశారు. తాను కచ్చితంగా సికింద్రాబాద్‌లో విజయం సాధించి పార్లమెంట్లో అడుగు పెట్టబోతున్నట్టు చెప్పుకొచ్చారు. తనపై అనర్హత వేటు వేయాలని చూస్తున్న బీఆర్ఎస్‌కు అది సాధ్యం కాదన్నారు దానం. దీనిపై న్యాయపోరాటం చేస్తనన్న కేటీఆర్‌కు సవాల్‌గా తాను కూడా న్యాయపోరాటం చేస్తాను అన్నారు.

# కొన్ని ఫ్యామిలీలకే ప్యాక్..

## - టీడీపీలో తమ్ముళ్ల ఆవేదన

విజయవాడ : టీడిపిలో కష్టపడి పనిచేసిన వారికి ఒక వైపు మొండి చేయి చూపిస్తూ, మరోవైపు డబ్బుండి లాబీయింగ్ చేసుకున్న వారికే పెద్ద పీట వేశారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కష్టపడి పనిచేసిన వారికి టికెట్లు లేవని తెలుగు తమ్ముళ్ళు గగ్గోలు పెడుతున్నారు. ఇక పార్టీ కోసం కుటుంబం మొత్తం కష్టపడినప్పటికీ, కొందరికీ మాత్రమే ఫ్యామిలీ ప్యాకేజ్ ఇవ్వడం పట్ల పార్టీలో సీనియర్లు అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. ఒక కుటుంబానికి ఒకే సీటు పాలసీతో చంద్రబాబు కొందరికి మొండి చేయి చూపించారు. కానీ అదే పాలసీని బ్రేక్ చేసి ఒక్కో కుటుంబానికి నాలుగేసి, మూడేసి, రెండేసి స్థానాలు కట్టబెట్టడంపై టీడీపీ సీనియర్ నేతలు ఆగ్రహిస్తున్నారు. పార్టీలో అందరికీ ఒకే పాలసీ ఉండాలని, పాలసీ కొంత మందికి మినహాయింపు ఉండకూడదని విమర్శిస్తున్నారు. రూల్ ఈజ్ రూల్, రూల్ ఫర్ ఆల్ అన్నట్లుగా పార్టీలో పాలసీ ఉండాలని, కానీ చంద్రబాబు మాటలకి, చేతలకి పొంతన ఉండడం లేదని తెలుగు తమ్ముళ్ల వాపోతున్నారు. ఒక కుటుంబానికి, ఒక సీటు విధానం పేరుతో సీనియర్ నేత, మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు, పరిటాల సునీత, జెసి దివాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డిలకు చంద్రబాబు రెండో టిక్కెట్టును నిరాకరించారు. అదే చంద్రబాబు తన కుటుంబానికి, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు కుటుంబానికి నాలుగేసి స్థానాలు, మాజీ మంత్రి అచ్చెంనాయుడు కుటుంబానికి మూడు స్థానాలు, ఇటీవలి వైసీపీ నుంచి టీడీపీలో చేరిన వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబానికి రెండు స్థానాలు కేటాయిచారు. చంద్రబాబు తన కుటుంబంలో తన (కుప్పం అసెంబ్లీ)తో పాటు తన తనయుడు లోకేష్‌కి మంగళగిరి అసెంబ్లీ, తన వియ్యంకుడు బాలకృష్ణకి హిందూపురం, వియ్యంకుడి అల్లుడు భరత్‌కు విశాఖపట్నం ఎంపీ స్థానం కేటాయించారు. అంటే నాలుగు స్థానాలు కేటాయించుకున్నారు. అలాగే యనమల రామకృష్ణుడు ఫ్యామిలీ విషయానికి వస్తే ఆయన ఎమ్మెల్సీగా ఉన్నారు. ఆయన కుమార్తె యనమల దివ్యకు తుని అసెంబ్లీ టికెట్ ఇచ్చారు. అల్లుడు మహేష్ యాదవ్‌కి ఏలూరు ఎంపీ టికెట్, వియ్యంకుడు సుధాకర్‌కి కడప జిల్లా మైదుకూరు అసెంబ్లీ టికెట్ ఇచ్చారు. అలాగే అచ్చెన్నాయుడు ఫ్యామిలీ విషయానికి వస్తే ఆయనకు టెక్కలి అసెంబ్లీ టిక్కెట్టు, ఆయన అన్న ఎర్రంనాయుడు కుమారుడు రామ్మోహన్ నాయుడుకి శ్రీకాకుళం ఎంపీ టిక్కెట్, రామ్మోహన్ నాయుడు బావ, చెల్లెలు భర్త ఆదిరెడ్డి శ్రీనివాస్‌కి రాజమండ్రి సిటీ అసెంబ్లీ టిక్కెట్టు ఇచ్చారు. ఇక ఇటీవలి వైసీపీ నుంచి టిడిపిలో చేరిన వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డికి నెల్లూరు ఎంపి టిక్కెట్, ఆయన భార్య ప్రశాంతి రెడ్డికి నెల్లూరు జిల్లా కొవ్వూరు అసెంబ్లీ టిక్కెట్ కట్టబెట్టారు. మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు టిడిపి పుట్టినప్పటి నుండి ఆ పార్టీలోనే కొనసాగుతున్నారు. పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్న నిరంతరం పార్టీ కోసమే పని చేసే అతి కొందరిలో ఆయనొక్కడు. పార్టీపై, పార్టీ అధినేతపై ప్రత్యర్థుల విమర్శలకు తనదైన శైలిలో పదునైన విమర్శలతో ఎదురుదాడి చేస్తారు. గత ఐదేళ్లలో పార్టీ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు, పార్టీపై దాడి జరిగినప్పుడు టిడిపిలో సీనియర్లుగా ఉన్న యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప, గంటా శ్రీనివాసరావు వంటి నేతలు పెద్దగా ప్రతిస్పందించలేదు. ఆ సందర్భంలో అయ్యన్నపాత్రుడు మాత్రం ఎక్కడా వెనక్కి తగ్గలేదు. రాష్ట్రంలో ఎక్కడ టిడిపి సభలు జరిగినా అక్కడికి వెళ్లడం, జగన్ ప్రభుత్వంపై విమర్శలు ప్రతిదాడులకు దిగేవారు. తన ఛలోక్తులతో సభికులను ఉత్సాహపరిచి, నవ్వించేవారు. గత ఐదేళ్లలో టిడిపి నేతల్లో అందరికంటే ఎక్కవ కేసులు నమోదు అయింది కూడా అయ్యన్న పాత్రుడి మీదనే. అనేక సార్లు అరెస్టు కూడా అయ్యారు. మాజీ మంత్రి, మాజీ స్పీకర్ కొడెల శివప్రసాద్ మరణం సందర్భంలో, అక్కడికెళ్లి జగన్ ప్రభుత్వంపై చేసిన విమర్శలు సంచలనం అయ్యాయి. అయ్యన్నపాత్రుడు తనకు ఎమ్మెల్యే, తన కుమారుడికి ఎంపీ టికెట్ అడిగారు. ఆయన కుమారుడు కూడా గత పదేళ్లుగా టిడిపిలోనే ఉన్నారు. కానీ చంద్రబాబు, అయ్యన్నపాత్రుడుకి నర్సీపట్నం అసెంబ్లీ స్థానం మాత్రమే కేటాయించారు. అయ్యన్న తనయుడు చింతకాయల విజయ్‌కి అనకాపల్లి ఎంపి టిక్కెట్టు ఇవ్వలేదు. ఆ కుటుంబానికి ఒక్కటే టికెట్ కేటాయించారు. అలాగే అనంతపురం జిల్లాలో పరిటాల కుటుంబం మంచి గుర్తింపు పొందింది. ఆ కుటుంబం కూడా పార్టీ పుట్టినప్పటి నుంచి టిడిపిలోనే ఉంది. పరిటాల రవి హత్య తరువాత, ఆయన భార్య సునీత, తనయుడు శ్రీరామ్ రాజకీయాల్లోకి వచ్చారు. ఆ కుటుంబం కూడా రెండు టిక్కెట్లు అడిగింది. పరిటాల సునీత, శ్రీరామ్‌కు రాప్తాడు, ధర్మవరం అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని కోరారు. ఆరకంగా వాళ్లు క్షేత్రస్థాయిలో పని చేసుకుంటున్నారు. అయితే ఆ కుటుంబానికి కూడా చంద్రబాబు ఒకే టికెట్ కేటాయించారు. పరిటాల సునీతకు రాప్తాడు అసెంబ్లీ టిక్కెట్టు కేటాయించి, తనయుడు శ్రీరామ్‌కి మాత్రం ధర్మవరం కేటాయించలేదు. దీంతో సునీతమ్మ వర్గీయుల్లో అసంతృప్తి ఉండిపోయింది. అలాగే అనంతపురంలో మరో ఫ్యామిలీ జేసీ దివాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి ఫ్యామిలీ రాజకీయంగా మంచి గుర్తింపు పొందింది. ఆ కుటుంబానికి కూడా ఒకే టిక్కెట్టు ఇచ్చారు. జేసీ ప్రభాకర్ రెడ్డి తనయుడు జేసీ అస్మిత్ రెడ్డికి తాడిపత్రి అసెంబ్లీ టిక్కెట్టు కేటాయించగా, జేసీ దివాకర్ రెడ్డి తనయుడు పవన్ రెడ్డికి మాత్రం అనంతపురం ఎంపి టిక్కెట్ ఇవ్వలేదు. రెండు సీట్లు ఇచ్చేందుకు చంద్రబాబు నిరాకరించారు. తమకు వర్తించే ఒక కుటుంబానికి ఒక టిక్కెట్టు సూత్రం చంద్రబాబు, యనమల, అచ్చెంనాయుడు విషయంలో ఎందుకు వర్తించలేదని సీనియర్లు ప్రశ్నిస్తున్నారు. పార్టీ పుట్టినప్పటి నుండి ఉన్న వారిని, సీనియర్లను పక్కన పెడుతున్నారని మండిపడుతున్నారు. మరో వైపు చూస్తే అసలు టిడిపికి ఏ మాత్రం సంబంధం లేని వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి సైకిలెక్కగానే ఆయనకు ఆయన సతీమణికి రెండుటికెట్లు ఇచ్చారని విమర్శిస్తున్నారు.. కేవలండబ్బుఉందని టికెట్లు ఇస్తున్నారని వ్యాఖ్యానాలు పెరిగిపోతున్నాయి. అదే సమయం లో కష్టపడిన వారికి గుర్తింపు లేదా అని ప్రశ్నిస్తున్నారు. ఇక ఒక్క టికెట్ కూడా దక్కని వారు చాలా మంది ఉన్నారు. వారంతా తాము ఏం పాపం చేశామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బుతోనే కొలుస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కోసం కుటుంబాలు సైతం కష్టపడినా కొందరికీ ఫ్యామిలీ ప్యాకేజ్ ఇచ్చితమనుఉపవాసం ఉంచుతున్నారని వాపోతున్నారు.

# పురుహూతికా ఆశీస్సుల తర్వాత ప్రచారం

కాకినాడ : ఎన్నికల ప్రచారానికి పవన్ సిద్ధమయ్యారు. పొత్తులతో పాటు సీట్ల కేటాయింపు తుది దశకు చేరుకోవడంతో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టాలని పవన్ నిర్ణయించారు. తాను పోటీ చేయబోయే పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ఈనెల 30 తేదీని ముహూర్తంగా ఫిక్స్ చేశారు. అక్కడి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారని జనసేన వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే జనసేన 18 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన సంగతి తెలిసిందే. టిడిపి తో పాటు బిజెపి అభ్యర్థుల ఎంపిక సైతం దాదాపు తుది దశకు చేరుకుంది. దీంతో ప్రచారం ముమ్మరం చేయాలని మూడు పార్టీలు నిర్ణయించాయి. ముందుగా అష్టాదశ మహా శక్తి పీఠాల్లో ఒక శక్తిపీఠమైన శ్రీ పురుహూతీక అమ్మవారిని పవన్ దర్శించుకున్నారు. అక్కడ వారాహి వాహనానికి పూజలు చేసిన అనంతరం దత్త పీఠాన్ని సందర్శిస్తారు. మూడు రోజుల పాటు పిఠాపురం నియోజకవర్గంలోనే పవన్ ఉండనున్నారు. పార్టీ శ్రేణులతో వరుస గా సమావేశం కానున్నారు. మండలాల వారీగా క్రియాశీలక నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి.. దిశా నిర్దేశం చేయనున్నారు. టిడిపి, బిజెపి నాయకులతో భేటీ కానున్నారు. ఇకనుంచి ఇతర ప్రాంతాల్లో పర్యటనల కు వెళ్లాలన్నా.. పిఠాపురం నుంచి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఉగాది వేడుకలను సైతం పవన్ పిఠాపురంలో జరుపుకోనున్నారు. అటు రాష్ట్ర వ్యాప్త పర్యటనలు మూడు విడతల్లో చేపట్టాలని పవన్ నిర్ణయించారు. జనసేన పోటీ చేయబోయే అన్ని నియోజకవర్గాల్లో పవన్ పర్యటన ఉంటుంది. అందుకు తగ్గట్టు షెడ్యూల్ ను పార్టీ వర్గాలు సిద్ధం చేస్తున్నాయి. మధ్యలో భాగస్వామ్య పక్షాల నేతలతో కలిసి ప్రచార వేదికలను పంచుకొనున్నారు. చంద్రబాబు, పురందేశ్వరి, బిజెపి అగ్ర నేతలు కలిసి ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొనన్నారు. జనసేన పోటీ చేయబోయే కాకినాడ, మచిలీపట్నం పార్లమెంట్ స్థానాల పరిధిలో కూడా పవన్ ప్రచార సభలు ఎక్కువగా ఉండేలా జనసేన నేతలు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఎన్నికల ప్రచార శైలిపై పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్ నేతలతో సమీక్షించారు. మూడు పార్టీల శ్రేణులు సమన్వయంతో ముందుకు సాగడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. పిఠాపురంలో పవన్ ను ఓడించాలని వైసీపీ పక్కా ప్లాన్ తో ఉంది. ఇప్పటికే అక్కడ తెలుగుదేశంతో పాటు జనసేన నాయకులను ఆకర్షించే పనిలో పడింది. వందల కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో జనసేన నాయకులు ఒకరకంగా ఆందోళన చెందుతున్నారు. గత అనుభవాల దృష్ట్యా పవన్ కళ్యాణ్ కూడా అలెర్ట్ అయ్యారు. ఎన్నికల వరకు పిఠాపురం లోనే ఉండడానికి డిసైడ్ అయ్యారు. పిఠాపురం నుంచి రాష్ట్రవ్యాప్త కార్యకలాపాలకు పవన్ శ్రీకారం చుట్టనున్నారు. జనసేన కార్యకలాపాలన్నీ అక్కడి నుంచే జరపడానికి పార్టీ వర్గాలు నిర్ణయం తీసుకున్నాయి.

# కమలం కేడర్ లో అంతర్మథనం



విజయవాడ : ఆంధ్రప్రదేశ్ లో బీజేపీకి నోటా కంటే ఓట్ల శాతం తక్కువ అని అంటారు. కమలం పార్టీ నేతలు ఆ మాటంటే కోప్పడతారు కానీ అభ్యర్థుల ఎంపిక చూస్తే తెలియడం లేదూ అని ప్రశ్నలు పార్టీ అగ్రనాయకత్వానికి సూటిగా తాకుతున్నాయి. ఆ పార్టీ ఆరు పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. అయితే ఒక్కరూ బీజేపీ సిద్ధాంతాలను అలవర్చుకున్న వారు కాదు. పోనీ దశాబ్దాల తరబడి పార్టీలో పనిచేసిన వారు కాదు. అందులో నరసాపురం అభ్యర్థి శ్రీనివాస వర్మను మినహాయిస్తూ మిగిలిన ఐదుగురు పార్టీలు మారి వచ్చిన వాళ్లే. సహజంగా ఆర్ఎస్ఎస్ లేదా.. బీజేపీ అనుబంధ సంస్థల నుంచి వచ్చిన వారికి పార్టీ అధిక ప్రాధాన్యత ఇస్తుంది. అయితే ఏపీలో మాత్రం అందుకు విరుద్ధంగా అభ్యర్థుల ఎంపిక జరిగింది. అరకు నుంచి కొత్తపల్లి గీత, రాజమండ్రి నుంచి పురంద్రీశ్వరి, అనకాపల్లి నుంచి సీఎం రమేష్, తిరుపతి నుంచి వరప్రసాదరావు, రాజంపేట నుంచి కిరణ్ కుమార్ రెడ్డి ఈ ఐదుగురిలో ఏ ఒక్కరికీ బీజేపీ బ్యాక్ గ్రౌండ్ లేదు. బ్యాక్ గ్రౌండ్ చూస్తే మాత్రం వీరికి మరో రాష్ట్రంలో అయితే సీటు దక్కేది కాదు. కేవలం ఏపీలో మాత్రమే సీట్లు దక్కాయన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఏపీలో బీజేపీ బలహీనం అనడానికి ఇంత కంటే ఉదాహరణ ఏమి కావాలంటూ ప్రత్యర్థి పార్టీలు ప్రశ్నిస్తున్నాయి. తమకు సరైన నేత లేకపోయినా కేంద్రంలో అధికారంలో ఉండటంతో బీరాలు పోవడం తప్ప బీజేపీకి ఏపీలో అంత సీన్ లేదని అనుకోవచ్చున్న అభిప్రాయం అభ్యర్థుల ఎంపిక చూస్తేనే అర్థవుతుందంటున్నారు. అరకు నుంచి బరిలోకి దిగుతున్న కొత్తపల్లి గీత గతలో వైసీపీ నుంచి ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత టీడీపీలోకి మారారు. ఆ తర్వాత బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. అరకు పార్లమెంటు స్థానంలో ఇప్పటి వరకూ బీజేపీ గెలిచిన దాఖలాలు లేవు. అక్కడ కాంగ్రెస్, వైసీపీలు మాత్రమే గెలుస్తూ వస్తున్నాయి. అలాంటి సీటులో పార్టీ మారి వచ్చిన గీతను ఎంపిక చేశారంటున్నారు. పురంద్రీశ్వరి ఇప్పుడయితే పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కానీ.. ఆమె కాంగ్రెస్ హయాంలో కేంద్ర మంత్రిగా పనిచేశారు. కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరి ఎన్టీఆర్ కుమార్తెగా ఆమెకు ఆ ప్రాధాన్యత దక్కిందనుకోవచ్చు. రాజమండ్రిలో బీజేపీ అభ్యర్థి ఎంపిక కొంత వరకూ సరైనదేనని చెప్పాలి. రాజమండ్రి పార్లమెంటు స్థానంలో బీజేపీ, టీడీపీ ఎక్కువ సార్లు గెలవడం కూడా ఆమె ఎంపిక ప్రాధాన్యతను చెబుతుంది. సామాజికవర్గం పరంగా కూడా అక్కడ ఆమె ఎంపిక సరైనదేనని అంటున్నారు. రాజంపేట నుంచి బరిలో ఉన్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి. 2014లో ఆయన జై సమైక్యాంధ్ర పార్టీ పెట్టారు. తర్వాత సుదీర్ఘకాలం రాజకీయాలకు దూరంగా ఉన్నారు. తర్వాత కాంగ్రెస్ లో చేరారు. అక్కడ ఇమడ లేకపోయారు. దీంతో చివరకు ఆయన బీజేపీని ఎంచుకుని రాజంపేట అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. సీఎం రమేష్ అనకాపల్లి అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. ఆయన టీడీపీ నుంచి బీజేపీలో చేరారు. బీజేపీలో ఈయన వయసు నాలుగున్నరేళ్లు మాత్రమే. తిరుపతి ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావు అయితే ఏకంగా పార్టీ చేరిన రోజే ఆయన టిక్కెట్ దక్కించుకున్నారు. పార్టీలో చేరిన రోజే ఆయనకు టిక్కెట్ కన్ఫర్మ్ అయింది. ప్రజారాజ్యం, వైసీపీ, జనసేన ఇప్పుడు బీజేపీ.. పార్టీలు ఏదైనా టిక్కెట్ మాత్రం నాదేనంటూ ఆయన జనం ముందుకు వస్తున్నారు. ఒక్క నరసాపురం అభ్యర్థి శ్రీనివాసవర్మ మాత్రమే ఇందుకు మినహాయింపు. ఆయన బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ స్థాయి నుంచి ఎంపీ అభ్యర్థి టిక్కెట్ దక్కించుకున్నారు. ముప్పయి ఏళ్లుగా బీజేపీలో వివిధ పదవుల్లో ఉన్నారు. ఆయన ఒక్కడే ఇందుకు మినహాయింపు అన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# టిక్కెట్ రాని నేతలకు పార్టీ పదవులు

విజయవాడ : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు సీనియర్ నేతలకు పార్టీ పదవుల్ని ప్రకటించారు. వీరంతా వివిద స్తానాల్లో పని చేసుకుంటూ పోటీకి ప్రయత్నాలు చేసిన వాళ్లే. అయితే పొత్తుల్లో భాగంగా వారు త్యాగాలు చేయాల్సి రావడంతో.. వారికి పార్టీ పరమైన ప్రాధాన్యత ఇచ్చారు. రామచంద్రాపురం నియోజకవర్గానికి చెందిన రెడ్డి సుబ్రహ్మణ్యంను పొలిట్ బ్యూరో సభ్యులుగా నియమించారు. ఆయన రామచంద్రాపురం టిక్కెట్ ఆశించారు. ఆ స్థానం జనసేన పార్టీకి ఇవ్వకపోయినప్పటికీ వాసంశెట్టి సుభాష్ అనే యువనేతకు అవకాశం కల్పించారు. దీంతో రెడ్డి సుబ్రహ్మణ్యం అసంతృప్తికి గురి కాకుండా పొలిట్ బ్యూరో పదవి ఇచ్చారు. మాజీ మంత్రి కేఎస్ జవహర్‌కు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చారు. ప.గో జిల్లా కొవ్వూరుకు చెందిన జవహర్ కు సొంత పార్టీలో అసమ్మతి ఎక్కువ కావడంతో టిక్కెట్ ఇవ్వలేదు. దీంతో ఆయన అసంతృప్తికి గురయ్యారు. పార్టీ కోసం పని చేసేలా కీలక పదవి ఇచ్చి బుజ్జగించారు. ఇక విశాఖపట్నం పార్లమెంట్ అధ్యక్షులుగా గండి బాబ్జీని నియమించారు. పార్టీ తొలి జాబితా ప్రకటించిన రోజున ఆయన టీడీపీకి రాజీనామా చేశారు. గాజువాక సీటును ఆయన ఆశించారు. ఇవ్వకపోవడంతో పార్టీకి రాజీనామా చేశారు. తర్వాత విశాఖ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ఆయనను బుజ్జగించి రాజీనామా ఉపసంహరించుకునేలా చేశారు. ఇప్పుడు విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడిగా పదవి ఇచ్చారు. ఇక హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులుగా బీవీ వెంకటరాముడిని నియమించారు. ఆయన గుంతకల్లు లేదా హిందూపురం ఎంపీ టిక్కెట్ ను ఆశించారసీఎం రమేష్ పార్టీ మారినప్పటికీ టీడీపీలోనే ఉన్న సీఎం సురేష్ కూడా కడప జిల్లాలో ఏదో ఓ సీటు ఆశించారు. ఆయనకు పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పదవి ఇచ్చి బుజ్జగించారు. డోన్ సీటు ఆశించిన మన్నె సుబ్బారెడ్డికి సమీకరణాల్లో భాగంగా సీటు కేటాయించలేకపోయారు. ఆయనకూ పార్టీ కార్యనిర్వహాక కార్యదర్శి పదవి ఇచ్చారు. కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు, ముదునూరి మురళీకృష్ణంరాజు, వాసురె?డ్డి ఏసుదాసులకు పార్టీ పదవులు ఇచ్చారు. టిక్కెట్లు రాని మరికొంత మంది నేతలు కూడా అసంతృప్తికి గురయ్యారు. ఏలూరు ఎంపీ టిక్కెట్ ఆశించిన మాగంటి బాబు తనకు అన్యాయం జరిగిదని వాపోయారు. ఆయనకు ఎంపీ టిక్కెట్ కాకపోతే కైకలూరు టిక్కెట్ ఇస్తారని అనుకున్నారు. కానీ కైకలూరు బీజేపీకి వెళ్లింది. దీంతో ఆయన అసంతృప్తి గురయ్యారు. ఆయనతో వైసీపీ సంప్రదింపులు జరుపుతున్నట్లుగా తెలుస్తోంది.

# బెజవాడలో అన్నదమ్ముల సవాల్

విజయవాడ : సొంత సోదరులే.. రాజకీయ ప్రత్యర్థులుగా మారిపోయారు. ఆ గట్టు ఈ గట్టు అంటూ ఏదీ లేదు? ఎవరి గట్స్ ఏంటో జనం మధ్యే తేల్చుకుంటామంటూ ఎన్నికల యుద్ధానికి కాలు దువ్వుతున్నారు. ఇప్పటికే ఇద్దరి అభ్యర్థిత్వాలను ఖరారు చేశాయి ఆయా పార్టీలు.. సిట్టింగ్ ఎంపీ కేశినేని శ్రీనివాస్ అలియాస్ నాని ఈసారి వైసీపీ అభ్యర్థిగా బెజవాడ యుద్ధానికి సిద్ధమవగా, ఆయనకు సవాల్ విసురుతున్నారు నాని సొంత సోదరుడు కేశినేని శివనాథ్ అలియాస్ చిన్ని ఈ ఇద్దరు అన్నదమ్ముల సమరంతో వైసీపీ వర్సస్ టీడీపీ కూటమి పోటీ కాస్తా.. నాని వర్సెస్ చిన్ని అన్నట్లు మారిపోయింది. ఆంధ్ర రాజకీయాలకు కేరాఫ్‌గా చెప్పే విజయవాడలో పాలిటిక్స్ ఎప్పుడూ డిఫరెంట్‌గా ఉంటాయి. ఆ క్రమంలోనే ఇద్దరు అన్నదమ్ముల మధ్య సవాల్‌గా మారాయి. హేమాహేమీ నేతలు ఎందరో ప్రాతినిధ్యం వహించిన బెజవాడ పార్లమెంట్‌లో ఈసారి బ్రదర్స్ మధ్య పోటీ కాకరేపుతోంది. దీంతో రాజకీయ రాజధానిగా నిలిచిన విజయవాడలో లోక్‌సభ ఎన్నికలు ఆసక్తికరంగా మారిపోయాయి. అధికార వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిట్టింగ్ ఎంపీ కేశినేని నాని.. కొద్ది రోజుల క్రితమే టీడీపీకి రాజీనామా చేసి వైసీపీ గూటికి చేరారు. పార్టీలో చేరిన 24 గంటల్లోనే ఆయనకు టికెట్ ఖరారు చేసింది అధికార పార్టీ గత రెండు ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా గెలిచిన నాని ఈసారి వైసీపీ తరఫున పోటీ చేసి హ్యాట్రిక్ సాధించాలని తహతహలాడుతున్నారు. స్వతహాగా వ్యాపారవేత్త అయిన కేశినేని నాని 2009లో ప్రజారాజ్యం పార్టీ నుంచి రాజకీయాల్లో ప్రవేశించారు. 2014లో టీడీపీ తరఫున ఎంపీగా పోటీ చేసి సంచలన విజయం సాధించారు. ఆ ఐదేళ్లు తన పనితీరుతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాని? 2019లో ఫ్యాన్ హవాను తట్టుకుని రికార్డు లెవల్ లో విజయం సొంతం చేసుకున్నారు. పార్లమెంట్ పరిధిలో ఒక్క అసెంబ్లీ నియోజకవర్గంలో మాత్రమే టీడీపీ గెలిచినా, ఎంపీగా నాని గెలవడం వెనుక ఆయన వ్యక్తిగత ఇమేజ్ కూడా ఉందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఇలా వరుసగా రెండుసార్లు గెలిచిన నాని? ఈ మధ్యే పార్టీ మారారు. తన స్థానంలో కేశినేని చిన్నిని ప్రోత్సహిస్తున్నారని టీడీపీపై తిరుగుబాటు చేశారు ఎంపీ నాని. రెండోసారి గెలిచిన తర్వాత ఎంపీ నానికి? టీడీపీ స్థానిక నేతలకు పెద్ద గ్యాపే వచ్చింది. నియోజకవర్గ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చిన నాని? స్థానిక నేతలను అసలు లెక్క చేసేవారు కాదు. ఇలా ఈ గ్యాప్ పెరిగి పెద్దదై.. ఏకంగా తిరువూరు బహిరంగ సభకు రావొద్దంటూ సిట్టింగ్ ఎంపీకి కబురు పంపేంత వరకు వెళ్లింది. ఎంపీగా గెలిచిన తనను కాదని అధిష్టానం.. ఇతరుల మాటలు వింటుందని అసంతృప్తికి లోనైన నాని? టీడీపీతో తెగతెంపులు చేసుకున్నారు? ఆ వెంటనే సీఎం జగన్‌ను కలిసి వైసీపీలో చేరారు. ఎంపీ టికెట్ తెచ్చుకున్నారు. సీఎం జగన్ ఆశీస్సులతో మరోసారి పోటీ చేస్తున్న ఎంపీ నాని? హ్యాట్రిక్‌పై నమ్మకం పెట్టుకున్నారు. కానీ, ఆయన విజయ పరంపరకు బ్రేక్ వేస్తానని టీడీపీ అభ్యర్థి కేశినేని చిన్ని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎంపీగా నాని రెండోసారి గెలిచిన తర్వాత నియోజకవర్గ పరిధిలో టీడీపీ నేతలతో తీవ్రంగా విభేదించడంతో అధిష్టానం చాలా కాలం ముందే చిన్నిని రంగంలోకి దింపింది. నానితో సమానంగా చిన్నికి పార్టీలో ప్రాధాన్యమిచ్చింది. అధిష్టానం అండదండలతో చిన్ని కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేసి.. తనకంటూ సొంత గ్రూపు తయారు చేసుకున్నారు. నేతలతో సమన్వయం చేసుకుంటూ అధిష్టానం అండదండలతో నియోజకవర్గ వ్యాప్తంగా పరిచయాలు పెంచుకున్నారు.

మరోవైపు వైద్య శిబిరాలతోపాటు సేవా కార్యక్రమాలతో ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్నారు. యువనేత లోకేశ్ యువగళం పాదయాత్ర విజయవంతం చేయడంలో నూటికి నూరు శాతం సక్సెస్ అయ్యారు చిన్ని పార్టీలో తిరుగులేని లీడర్‌గా ఎదిగారు. ఆ ధీమాతోనే టీడీపీ కోటను నిలబెడతానని తొడగొడుతున్నారు. విజయవాడను గెలిచి చంద్రబాబుకు కానుక ఇస్తానని చెబుతున్నారు చిన్ని ఇలా ఈ ఇద్దరు అన్నదమ్ములు తగ్గేదేలే అన్నట్లు పోటీ పడుతుండటంతో... బెజవాడలో రాజకీయ యుద్ధం ఆసక్తికరంగా మారింది. గత ఎన్నికల్లో పార్లమెంట్ పరిధిలోని ఆరు నియోజకవర్గాలు గెలుచుకున్న వైసీపీ... ఈసారి లోక్‌సభ స్థానాన్ని తన ఖాతాలో వేసుకునేలా పావులు కదుపుతోంది. ఐతే, ఈసారి లోక్‌సభతోపాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలను గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తోంది టీడీపీ దీంతో రెండు పార్టీలకు విజయవాడ లోక్‌సభ స్థానం కత్తిమీద సాములా మారింది. వైసీపీ ఒకవైపు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మరోవైపు తలపడుతున్న ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, కమ్యూనిస్టులు కూడా పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకప్పుడు కాంగ్రెస్‌తోపాటు కమ్యూనిస్టులు కూడా ఈ లోక్‌సభ పరిధిలో గణనీయంగా ప్రభావం చూపారు. ఇప్పుడు వారు చీల్చే ఓట్లు కూడా ప్రధాన పార్టీల తలరాతలను మార్చబోతున్నట్లు చెబుతున్నారు. దీంతో విజయం ఎవరిని వరిస్తుందోనన్న ఉత్కంఠే ఎక్కువగా కనిపిస్తోంది. ఏదిఏమైనా విజయవాడలో విజయతిలకం దిద్దడం అంత ఈజీ కాదంటున్నారు పరిశీలకులు. మరి ఓటర్లు ఎవరికి జైకొడతారో చూడాలి.

# నాదెండ్లపై జనసైనికులు గరం.. గరం

గుంటూరు : జనసేన పార్టీ నేతల్లో ఆగ్రహం వ్యక్తమవుతుంది. తమకు బలమున్న చోట, బలమైన నేతలున్న చోట కాకుండా ఇతర స్థానాలను తీసుకోవడం పట్ల వారు గుర్రుగా ఉన్నారు. తొలుత 24 స్థానాలంటే ఒకింత అసహనానికి గురైన క్యాడర్, లీడర్లు.. ఆ తర్వాత 21కి తగ్గించుకున్న తర్వాత ఒకింత ఆందోళనకు గురయ్యారు. పట్టున్న ప్రాంతంలో కాకుండా జనసేనను బలహీనంగా ఉన్న చోట పోటీ చేయించి మరింత వీక్ చేసేందుకు చేసిన ప్రయత్నాల్లో మిత్రపక్షం సక్సెస్ అయిందన్నది నేతల వాదనగా వినిపిస్తుంది. బలమైన తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఎక్కువ స్థానాలను తీసుకోకపోవడంతో పాటు అసలు నేతలే లేని చోట తాము తగుదునమ్మా అంటూ బరిలోకి దిగడం ఎంతవరకూ సబబని ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా పవన్ కల్యాణ్ ను సీట్ల విషయంలోనూ, స్థానాల ఎంపికలోనూ, అభ్యర్థుల ఖారారులోనూ తప్పుదోవ పట్టించింది నాదెండ్ల మనోహర్ అని పలువురు నేతలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. రైల్వే కోడూరు వంటి స్థానాల్లో పోటీ చేయడం అవసరమా? అని ప్రశ్నిస్తున్నారు. అక్కడ నేతలు కానీ, క్యాడర్ కాని ఎవరైనా ఉన్నారా? అని నిలదీస్తున్నారు. తెలుగుదేశం పార్టీకి ప్రయోజనం చేకూర్చడం కోసమే నాదెండ్ల మనోహర్ ఆ పార్టీ కోవర్టుగా వ్యవహరించి పవన్ ను పక్కదారి పట్టించేలా చేస్తున్నారని నేతలు ఆరోపిస్తున్నారు. నాదెండ్ల తొలి నుంచి పార్టీలో పవన్‌ను కలవనివ్వకుండా అడ్డుకోవడమే కాకుండా తప్పుడు సలహాలు ఇస్తున్నారని, ఆ ప్రమాదాన్ని తాము ముందే ఊహించామని అంటున్నారు. పార్టీని పణంగా పెట్టి... నాదెండ్ల మనోహర్ కారణంగానే అనేక మంది నేతలు పార్టీని వీడిపోయిన విషయాన్ని కూడా వారు గుర్తు చేస్తున్నారు. నాదెండ్ల తొలి నుంచి పవన్ పక్కనే తిరుగుతూ తప్పుడు సమాచారం అందిస్తూ పార్టీ కోసం, పవన్ కోసం పనిచేస్తున్న నేతలను పక్కన పెడుతూ వస్తున్నారన్నారు. కేవలం తాను గెలవడం కోసం నాదెండ్ల పార్టీని పణంగా పెట్టారంటున్నారు. ఆయన అనుమతి లేనిదే పవన్ ను కలిసేందుకు కూడా వీలులేదని, సీట్ల సర్దుబాటు విషయంలోనూ నాదెండ్ల చంద్రబాబు పక్షాన చేరి పవన్ ను తన మాటలతో మార్చివేశారంటున్నారు. నాదెండ్లతో పాటు లింగమనేని కూడా పరోక్షంగా పవన్ కు సలహాలిస్తున్నందునే ఆయన ఈ నిర్ణయాలు తీసుకుంటున్నారని వాపోతున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఒక్క స్థానాన్ని తీసుకోవడమేంటని వారు సూటిగానే ప్రశ్నిస్తున్నారు. పారా చూట్ నేతలకు... నాదెండ్ల మనోహర్ ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు టిక్కెట్లు ఇప్పించడంలో పవన్ ఒప్పించడంలో సక్సెస్ అయ్యారంటున్నారు. పారాచూట్ నేతలకు టిక్కెట్లు ఇవ్వడవేంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తిరుపతి సీటును అప్పుడే పార్టీలో చేరిన ఆరణి శ్రీనివాసులుకు ఎలా ఇస్తారంటూ అక్కడి జనసేన నేతలు గుర్రుమంటున్నారు. టిక్కెట్లు పొందిన వారిలో ఎక్కువ మంది ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలేనని, పార్టీలో కష్టపడిన వారికి నాదెండ్ల ప్రాధాన్యత లేకుండా చేశారంటున్నారు. అధికారంలోకి వస్తే తాను మంత్రిపదవిని పొందాలన్న ఏకైక లక్ష్యంతో నాదెండ్ల మనోహర్ పవన్ కు తప్పుడు సలహాలు, సూచనలు ఇస్తూ జనసైనికుల్లో రాంగ్ సిగ్నల్స్ పంపారని, ఇలాగయితే పవన్ పార్టీని కూడా విలీనం చేసేంతవరకూ నాదెండ్ల నిద్రపోరని కూడా సోషల్ మీడియాలో కామెంట్స్ పోస్టు చేస్తున్నారు.